గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 8 • సంచిక 2 • మే 2025 • వెల రూ.18/-

తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు

గొప్పతనము

ప్రత్యేక సంచిక

ఆనందంగా జీవించండి.
హుందాగా ధరించండి.
మీతోపాటు శ్వాసిస్తుండే
లినెన్ దుస్తులతో!

LINEN PARK®

SHIRTS • TROUSERS • FABRICS

By

RAMRAJ

STORE LOCATION

Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

మీకూ, మిమ్మల్ని అభిమానించేవారికి
గొప్పతనాన్ని అందించే సమాచారాన్ని అందిస్తూ
అద్భుతమైన జీవితాన్ని జీవించేందుకు తగిన మార్గాలను సూచించే

గొప్పతనము

ప్రత్యేక సంచిక

అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని
మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా భావిస్తున్నాము.

గౌరవనీయులకు...

నమస్కారం.

ఉన్నతమైన జీవితాన్ని జీవించాలనేదే అందరి యొక్క కోరికగా ఉంటోంది. అయితే, ఏది ఉన్నతమైనది అనే విషయంలో స్పష్టత అత్యంతావశ్యకం. మంచి భావనలు, మంచి పనులే గౌరవనీయమైన ఉన్నతమైన జీవితాన్ని బహుమతిగా అందిస్తుంటాయి. ఆ విషయాన్ని బాల్యప్రాయం నుంచే పిల్లల మనస్సులలో మొలకెత్తించడమనేది ముఖ్యాతిముఖ్యం. మంచి, చెడులు కలగలిసిన సమాజంలో, మన పిల్లలు క్లిష్టమైన పరిస్థితులలో కూడ మంచినే ఎంపిక చేసుకునే విధంగా, న్యాయంవైపు నిలబడటాన్ని నేర్పించాలి.

చెప్పులు కుడుతుండే ఒక సాధారణ కార్మికునికి జన్మించి, అమెరికా దేశానికి చెందిన గొప్ప నాయకునిగా, అధ్యక్షునిగా బాధ్యతలను స్వీకరించిన వ్యక్తి అబ్రహాం లింకన్. ఆయన, చరిత్రలో ఓ గొప్ప నాయకునిగా ఎదిగిన తరువాత కూడ, ఒక ప్రతిపక్ష నాయకుడు ఆయనను అవమానించాలని అనుకున్నాడు. ''శ్రీమాన్ లింకన్ గారూ, మీ నాన్న దగ్గరే మా నాన్నగారు బూట్లను కుట్టించుకుంటుండేవారు''అని హేళనగా చెప్పడాన్ని వినిన లింకన్, తనను అవమానించాలనుకుంటున్న సదరు వ్యక్తిని చూసిన లింకన్ నవ్వాడు. ''ఎంతో కష్టించి, నిజాయితీగా జీవించిన మా తండ్రిగారిని మీరు గుర్తు చేసినందుకు మనఃపూర్వక కృతజ్ఞతలు. మా తండ్రి, తమ జీవనశైలి ద్వారా ఆ న్యాయబద్ధమైన జీవితాన్నే మాకు అలవాటు చేశారు. ఆయన దగ్గర నేను చెప్పులు కుట్టే పనిని చాలా చక్కగా నేర్చుకున్నాను. ఒకవేళ మీ బూట్లు తెగినట్లయితే, నా దగ్గరకు తీసుకుని రాగలరు. మా ప్రియమైన నాన్నగారు కుట్టినట్లుగా, నేను కూడ మీ బూట్లను చక్కగా కుట్టి అందిస్తాను''అని చిరునవ్వుతో లింకన్ చెప్పిన జవాబును విన్న సదరు ప్రతిపక్ష నాయకునికి ఏది గొప్పతనం అనే విషయం చాలా చక్కగా అవగతమయ్యింది. తన తప్పును గ్రహించాడు.

'ఏ పని కూడ అవమానకరమైనది కాదు. నిజాయితీ, ప్రతిభాపాటవాలతో ఆ యా పనులు చేయడమే గొప్పతనం'అనే విషయాన్ని అవగతం చేశాడు అబ్రహాం లింకన్. పేదకుటుంబంలో జన్మించిన ఒకరు, ప్రపంచంలోని అగ్రరాజ్యానికి అధ్యక్షునిగా ఎదిగిన విషయానికంటే, లింకన్ యొక్క మానసికబలం, నిరంతర కృషి, మంచి పద్ధతులే ఆయనను చరిత్రలో గొప్పవ్యక్తిగా ముద్రితమయ్యేవిధంగా చేశాయి. తన తండ్రి దగ్గర ఏ యే విషయాలను నేర్చుకున్నాననే విషయాన్ని చెప్పిన లింకన్, తన కుమారునికి, అతని అధ్యాపకుడు ఏ యే విషయాలను నేర్పించాలనే విషయమై తన మనస్సులోని కోరికను, ఒక ఉత్తరం ద్వారా సదరు అధ్యాపకునికి పంపించినట్లుగా చెప్పబడుతోంది. నిజానికి ఆ ఉత్తరం, ఏది గౌరవప్రదమైన జీవితమనే విషయాన్ని అవగతం చేసే విధంగా ఉంది. ఆ ఉత్తరం ప్రపంచ ప్రసిద్ధం.

'మా అబ్బాయికి పుస్తకాలు అనే అద్భుత ప్రపంచం యొక్క ద్వారాలను తెరచి చూపండి. అదే సమయంలో, ప్రకృతి యొక్క అద్భుతాలను చూసి ఆశ్చర్యపడేవిధంగా నేర్పించండి. ఆకాశంలో ఎగురుతుండే పక్షుల స్వేచ్ఛను, తేనెటీగల చురుకుదనాన్ని, పచ్చని కొండచరియలపై పుష్పిస్తుండే అందమైన పువ్వులను చూసి ఆనందించడాన్ని నేర్పించండి.

ఈ ప్రపంచంలో మనుషులందరూ నిజాయితీపరులుగా ఉండరనే నిజాన్ని తనకు అవగతం చేయండి. అయితే పగవాళ్ళ మధ్యన కూడ ప్రేమాభిమానాలను కురిపించే మనుషులు కూడ ఉంటారనే నమ్మకాన్ని తన మనస్సులో బలపరచండి.

ఈర్ష్యాద్వేషాలు అతని మనస్సును పరిపాలించకుండా శ్రద్ధగా గమనించండి. దేనికైనా భయంతో ప్రక్కకు తొలగిపోతుండటమనేది పిరికితనం అనే విషయాన్ని తనకు అవగతం చేయండి. ముఖ్యాతి ముఖ్యంగా ఏమార్చడం కంటే అపజయాన్ని పొందడం ఎంతో మేలు అనే విషయాన్ని నా ప్రియాతిప్రియమైన కుమారునికి బోధించండి. ఎదుటివారు 'తప్పు'అంటూ విమర్శించినప్పటికీ, స్వీయచింతనపై గట్టి నమ్మకంతో ఉంటుండటాన్ని తనకు నేర్పించండి.

శాంతస్వభావులైన మనుషులను శాంతంగా, మొరటుతనంతో కూడిన మనుషులను కఠినచిత్తంతో ఎదుర్కొనేవిధంగా తనకు తగిన తర్ఫీదును ఇవ్వగలరు. తోటివారు చెప్పే విషయాలను చెవియొగ్గి వినాలని చెప్పండి. అయినప్పటికీ, నిజం అనే వడపోతతో ఆ యా విషయాలను వడకట్టి మంచి విషయాలను మాత్రమే ఎంపిక చేయడమనేది అలవాటు చేసుకోవాలని మా అబ్బాయికి వివరించండి.

వ్యథాభరితమైన సందర్భాలలో కూడ చిరునవ్వులను చిందించడం ఎలాగ అనే విషయాన్ని తనకు నేర్పించండి. కన్నీటిపర్యంతమైపోవడం కూడ ఏమాత్రం తప్పు కాదనే విషయాన్ని తను అర్థం చేసుకుంటే చాలు. నకిలీ జీవితాన్ని చూసినప్పుడు నవ్వుకోవడం, అబద్ధపు పొగడ్తలను విన్నప్పుడు తగిన హెచ్చరికతో ఉండాలనే విషయాలను తనకు నేర్పించండి.

అణచివేతను చూసినప్పుడు ఎదురొడ్డి నిలబడే ధైర్యాన్ని తనకు నేర్పించండి. అదే సమయంలో తన బలాన్ని దృఢచిత్తంతో వ్యక్తీకరించగల శాంతస్వభావాన్ని తనకు నేర్పించండి'అంటూ అబ్రహాం లింకన్ వ్రాసిన ఆ ఉత్తరం ముగుస్తుంది.

ఒక తండ్రిగా, తన కుమారుడు ఎటువంటి ఉన్నతమైన జీవితమును జీవించాలనే విషయాన్ని ఆశిస్తూ, ఆ యా విషయాలను కుమారునికి నేర్పించాలనే తపనతో ఉపాధ్యాయుని అభ్యర్థించిన ఆ ఉత్తరంలో, ఒక్కొక్కరికి అవసరమైన మంచి పద్ధతులు చాలా చక్కగా వ్యక్తీకరించబడుతున్నాయి.

ఒక చిన్నారిని పొందిన తల్లిదండ్రులు ఏ విషయాన్ని గొప్పగా భావిస్తారనే విషయాన్ని గురించి మన పూర్వీకులు స్పష్టంగా చెప్పారు. 'తన కుమారుడు గొప్ప ఐశ్వర్యవంతునిగా ఉన్నాడనేది కూడ తల్లికి పెద్ద విషయం కాదు. ఉన్నత పదవిలో ఉన్నాడనేది కూడ పెద్ద విషయం కాదు. అయితే 'మంచిభావనలతో జీవిస్తూ, మంచి పనులను చేస్తుండే అత్యుత్తమ మనిషిగా నీ కుమారుడు పేరు పొందాడు' అంటూ ఇతరులు చెప్పినప్పుడు, ఒక తల్లి, తన బిడ్డను కనిన తరుణానికంటే ఎంతో గొప్ప సంతోషాన్ని పొందుతుంటుంది'అని పెద్దల వాక్కు.

ఇదేవిధంగా అవిరళకృషితో తనను పెంచి, పెద్దజేసిన తండ్రికి ఒక కుమారుడు అందించాల్సిన ఘనత గురించి మన పూర్వీకులు స్పష్టీకరించారు. 'ఇంతటి ఉత్తముడైన కుమారుడిని పొందేందుకు ఇతని తండ్రి, ఎంత గొప్ప తపస్సు చేశాడో? అంటూ ఇతరులు పొగిడే విధంగా మంచి పద్ధతులను పాటిస్తూ, చక్కగా జీవిస్తూ, కన్న తండ్రికి ఘనతను అందించాలి'అనేదే ఆ సమాచారం. ఒక మనిషి యొక్క ధర్మబద్ధమైన జీవనశైలి, అతని తల్లిదండ్రులకు గౌరవాన్ని అందిస్తుంటుంది. ఒక పుత్రునిగా ఆవిధంగా జీవిస్తూ, తల్లిదండ్రుల ఘనతను కాపాడటం అతని బాధ్యత.

ఒకరు, తన చదువు, ఉద్యోగం, కృషి, ప్రతిభ మొదలైన వాటిని గురించి గొప్పగా భావించవచ్చు. వీటి వలన తను సాధించిన పురోగతిని తలుచుకుంటూ గర్వించవచ్చు. ఇతరులతో తన సాధనలను గురించి చెబుతూ ఆనందించవచ్చు. ఆ భావన సదరు వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని బలపరుస్తుంటుంది. అతని జీవితంలో చక్కని మానసిక తృప్తి లభిస్తుంటుంది. అదే, తను మరిన్ని సాధనలు చేసేవిధంగా ప్రోత్సహిస్తుంటుంది.

అయితే, ఈ గొప్పదనానికి ఒక హద్దు ఉన్నది. ఆ హద్దును దాటినట్లయితే, అది డాంబికంగా మారిపోతుంటుంది. ఆ గుణం ఒక వ్యక్తిని తలక్రిందులుగా మార్చేస్తుంటుంది. 'మనలాగ బాగా చదివిన వారెవ్వరూ లేరు','ఇంతటి గొప్ప ఉద్యోగాన్ని వేరెవ్వరూ పొందలేరు' అనే భావనలు తలెత్తుతుంటాయి. 'మనమే గొప్ప ప్రతిభావంతులం. మనకంటే ఏ ఒక్కరూ గొప్పగా పని చేయలేరు'అనే భావనలు తలెత్తుతుంటాయి. ఈ వైనం ఒకరి పురోభివృద్ధిని అడ్డుకుంటుంటుంది. కాబట్టి గొప్పతనానికి సంబంధించి తగిన జాగ్రత్తలు అత్యంతావశ్యకం.

చదువు, ఉద్యోగం, పురోగమన జీవితం అంటూ అన్నింటికీ మన పిల్లలను సిద్ధపరుస్తున్నాము. అదేవిధంగా ఇంటికీ, దేశానికీ గొప్పదనాన్ని అందించగల ఉన్నతమైన జీవితాన్ని వారు జీవించడమనేది అత్యంతావశ్యకం. మన తరువాతి తరానికి మంచి పద్ధతులను, నీతి నియమాలను నేర్పించుదాం. ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ తగదు. రేపటి మన పౌరులను చక్కగా తీర్చిదిద్దాలి. ఈ నెలవురోజులలో పిల్లలతో తగిన సమయాన్ని పంచుకుని సంతోషించేందుకు ఈ నెల 'తేటతెలుపు భావనలు' మీకు తోడుగా ఉంటుంటుంది. మీ పిల్లల అభివృద్ధికి తగిన సూచికలాగ ఉంటుంది.

The Culturepreneur

గురుకృప

సర్వేజనా సుఖినోభవంతు

కె.ఆర్. నాగరాజన్

వ్యవస్థాపకులు

రామ్‌రాజ్ కాటన్

భగవంతుడు రోజూ సవారీ చేస్తుండే రథాన్ని లాక్కెళుతుండే ఒక గుఱ్ఱం ఉన్నది. ఆ గుఱ్ఱం చాలా అందంగా, గంభీరముగా ఉంటుంది. ఆ గుఱ్ఱం భగవంతుని రథాన్ని లాక్కెళుతుంటుంది కనుక, దానికి అమితమైన గౌరవమర్యాదలు. కానీ, ఆ గుఱ్ఱం మనస్సులో ఒకవిధమైన ఆతృత. తను, మరింత అందంగా కనిపించాలనేది దాని యొక్క ఆతృత. 'ఈ ప్రపంచంలో తనకంటే ఏ ఒక్క జంతువు అందంగా ఉండకూడదు' అనేవిధంగా చాలా గొప్పస్థాయిని చేరుకోవాలనేది ఆ గుఱ్ఱం యొక్క ఆశ.

ఒకరోజు సంకోచంతో దేవునికి తన కోరికను విన్నవించుకుంది. ''స్వామీ! నాకు అందాన్ని, మంచి పద్ధతులను మీరు అనుగ్రహించారు. నేనింకా అందంగా ఉండాలనేదే నా ఆశ. నా ఆశను నెరవేర్చినట్లయితే, జీవితాంతం మీకు ఋణపడివుంటాను'' అని కోరుకుంది. అందుకు అంగీకరించిన భగవంతుడు ''నీకేమి కావాలో అడుగు. తప్పకుండా అనుగ్రహిస్తాను'' అన్ని అన్నాడు.

''నా శరీరం చక్కగా లేకపోవడం వల్లనే నా అందం చెడిపోతోంది. నా మెడను ఇంకొంచెం పొడవుగా చేసి, వీపు భాగాన్ని కొంచెం పెద్దదిగా చేసినట్లయితే, నా శరీరం అందంగా కనబడుతుంది. నా కాళ్ళు పొట్టిగా, లావుగా ఉన్నాయి. వాటిని సన్నగా, ఇంకొంచెం పొడవుగా మార్చివేస్తే, నా శరీరం క్రిందిభాగం కూడ చాలా అందంగా ఉంటుంది'' అని వేడుకుంది.

''అలాగా, నువ్వు అనుకున్నట్లుగానే మారిపోతావు'' అని సదరు వరాన్ని అనుగ్రహించాడు భగవంతుడు. వెనువెంటనే ఆ గుఱ్ఱం ఒక ఒంటెలాగ మారిపోయింది. మారిన తన ఆకృతిని చూసి అదిరిపడిన గుఱ్ఱం, ''స్వామీ, ఏంటిది? నేను అందంగా మారేందుకు వరాన్ని కోరుకుంటే, నన్ను ఈవిధంగా మార్చేశారు ఏమిటి?!'' అని ఆతృతతో ప్రశ్నించింది.

''నువ్వు అడిగినవిధంగానే అనుగ్రహించాను కదా? మెడను పొడవుగా చేసి, కాళ్ళను సన్నగా, పొడవుగా చేసి, వీపును పెద్దగా చేయడంతో ఒంటెలాగ మారిపోయావు'' అని బదులిచ్చాడు భగవంతుడు. అందుకు ఆ గుఱ్ఱం, ''నాకు ఒంటెలాగ ఉండేందుకు ఇష్టం లేదు. నేను గుఱ్ఱంలాగ ఉండటమే మంచిది అనుకుంటున్నాను. కాబట్టి స్వామీ, నన్ను మరలా గుఱ్ఱంలాగ మార్చేయండి'' వినయవిధేయతలతో వేడుకుంది.

మరలా దానిని గుఱ్ఱంలాగ మార్చేసిన దేవుడు, ''నువ్వు గుఱ్ఱంలాగ ఉండటాన్ని తలుచుకుని గర్వించు. నీ యొక్క రూపాన్ని చూసుకుంటూ ఆనందించు. ఏ ఒక్కరూ ఇతరులలాగ మారేందుకు ఆశించకూడదు. ఒక్కొక్కరూ ఒక్కొక్క ప్రత్యేకతను కలిగివుంటుంటారు. నీ వేగం, గాంభీర్యత ఒంటెకు లేకపోవచ్చు. కానీ, ఎడారిలో అది జీవించినట్లుగా నువ్వు జీవించలేవు'' అని సవివరముగా వివరించాడు భగవంతుడు.

ఒక్కొక్కరికి తనను గురించిన స్వీయమదింపు చక్కగా ఉన్నప్పుడే, అతని నుంచి గొప్పతనము, ఆత్మవిశ్వాసం చక్కగా వ్యక్తీకరించబడుతూ ఉంటాయి. తన ప్రతిభాపాటవాలు, సాధనలను గురించిన గౌరవభావం కలుగుతుంటుంది. ఒక్కొక్కరూ తన గురించి తను తలుచుకుంటూ గొప్పగా భావించేందుకు ఏమి చేయాలి?

● ఇతరులతో తనను పోల్చుకుంటూ 'ఇవన్నీ మనలో లేవే?'అని ఆలోచించడం నిరాశావహ భావన. దానికి బదులుగా మీకు ఏమేమి లభించాయనే విషయమై ఒక పట్టికను వేసి, అందుకు కృతజ్ఞతలను చెల్లించవచ్చు. పోలికలను ఈవిధంగా ఆశావహముగా మార్చుకోవడం ద్వారా అంతా మంచే జరుగుతుంటుంది. ఉదాహరణకు, 'నాకు లభించిన స్నేహబృందం ఈ ప్రపంచంలో వేరెవ్వరికీ లభించే అవకాశం లేదు' అని గొప్పగా భావించవచ్చు. 'నాలాగ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించేవారి సంఖ్య తక్కువ'అని సంతోషించవచ్చు. అది ఆశావహ భావనను అభివృద్ధి పరుస్తుంటుంది.

● నిరాశావహ భావనలు తలెత్తుతున్నప్పుడు, ఆ భావనలను మనస్సులోనుంచి సాధ్యమైనంత త్వరగా తరిమివేయాలి. అటువంటి భావనలను రేకెత్తిస్తుండే పరిస్థితుల నుంచి బయటపడి, వేరే ప్రదేశాలకు చేరుకోవాలి. స్నేహితులతో తగినంత సమయాన్ని గడపవచ్చు. వీనులవిందైన సంగీతాన్ని వినవచ్చు. దృశ్యశ్రవణ యంత్రంలోనో, యూ ట్యూబ్‌లోనో హాస్యభరిత సన్నివేశాలను చూడవచ్చు. అందమైన ప్రకృతి వాతావరణములో నడక వ్యాయామాన్ని చేయవచ్చు. వీటన్నింటికీ మనస్సును ఆశావహదృక్పథంలోకి మార్చగలిగే శక్తి ఉంటుంది. నిరాశావహ భావనలను ఆశావహ భావనలుగా మార్చేసుకోవాలి. 'నాకు ఎటువంటి ఉద్యోగం దొరకదు అనుకుంటాను'అని భావించడం కంటే, 'నాకు తగిన ఉద్యోగం దొరికేందుకు నేను ఏం చేయాలి?'అని ప్రశ్నించుకుని, అందుకు తగిన ప్రయత్నాలను చేయడం అత్యుత్తమం.

● నిరాశాజనకంగా మాట్లాడుతుండటం, విమర్శ పేరిట మనస్సును గాయపరుస్తుండే వ్యక్తుల నుంచి దూరంగా జరగండి. మీ చుట్టూ ఆశావహ భావనలతో కూడిన మనుషులు ఉండేవిధంగా చూసుకోవాలి. ఒకవేళ మీ ఉన్నతాధికారి లేక దగ్గరి బంధువు ఈ విధంగా ఉన్నట్లయితే, వారి నుంచి తప్పుకునేందుకు కుదరదు. అయితే వాళ్ళు ఏం మాట్లాడినప్పటికీ, వారి నుంచి బయటపడిన తరువాత, అద్దం ముందు నిలబడి, 'వాళ్ళు చెప్పినట్లుగా నేను అటువంటి మనిషిని కాదు. నా యొక్క ప్రతిభాపాటవాలను గురించి నాకు తెలుసు'అంటూ మీకు మీరే చెప్పుకుంటూ, మీ యొక్క ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధిపరుచుకోండి.

● మనలోని లోపాలు మన కళ్ళకు చాలా పెద్దవిగా కనిపిస్తుంటాయి. కొంతమంది, తమను ఇతరులతో పోల్చుకుంటూ కలత చెందుతుంటారు. అలాంటి భావనలే తప్పు. లోపాలు, సమస్యలు అంటూ లేనివారంటూ ఉండరు. మన కార్యాలయంలో పనులను చేస్తుండే తోటి ఉద్యోగులలో కొందరు, తమ సమస్యను గురించి మన దగ్గర ప్రస్తావించడమనేది జరగడం లేదు. వారి యొక్క ఆనంద భరతమైన ఇంకొక భాగాన్ని మాత్రమే మనకు చూపిస్తుంటారు. కాబట్టి, మన సమస్యలను తలచుకుంటూ వేదనపడటంలో అర్థం లేదు. వాటికి తగిన పరిష్కారాలను వెదకడమే అత్యుత్తమం.

● ఎవరైనా సరైన విమర్శలను చెప్పినట్లయితే, వాటిని మనసారా స్వీకరించండి. అయితే సదరు విమర్శలు ఆత్మవిశ్వాసాన్ని ధ్వంసం చేసేవిధంగానో, అవమానాన్ని ఏర్పరిచేవిధంగానో ఉండకూడదు. సరైన విమర్శలను మనసారా స్వీకరించి మనలను మనం అభివృద్ధి పరుచుకోవడమే సరైన పద్ధతి. విమర్శలను వింటూ కోపగించుకోవద్దు. ఆ యా విమర్శలు మీపట్ల శ్రద్ధతో చెబుతున్నవనే విషయాన్ని గ్రహించిన వెంటనే, సదరు విమర్శకులకు కృతజ్ఞతలను తెలియజేయండి. ఆ యా విమర్శలను గురించి రెండు మూడు రోజులపాటు ఆలోచించి, అవసరమైతే అందుకు తగిన మార్పులను స్వీకరించేందుకు ప్రయత్నించండి. ఒక విద్యార్థి యొక్క పరీక్షకు సంబంధించిన జవాబు పేపర్లలో తప్పులను దిద్దుతుండే అధ్యాపకుడు, ఈసారి ఆ విద్యార్థి మంచి మార్కులను పొందాలనే అక్కరతో సరిదిద్దడం జరుగుతుంటుంది. కాబట్టి విమర్శలను ఆవిధంగా స్వీకరించండి.

● సరైన విమర్శలను ఆహ్వానించవచ్చు. లేకపోతే, విమర్శ పేరిట మీ మనస్సును గాయపరిచేందుకు, అవమానపరిచేందుకు, హేళన చేసేందుకు ఏ ఒక్కరికీ ఎటువంటి హక్కు లేదు. ఆవిధంగా చేస్తుండే వ్యక్తులు మీ యొక్క గొప్పతనాన్ని ధ్వంసం చేయాలని భావిస్తుంటారు. వారు చెప్పేవి సద్విమర్శలు కాదు. మీ యొక్క క్షేమం కోసం వారు ఆవిధంగా మాట్లాడటం లేదు. వారు, తమ మనస్సులలోని ఈర్ష్యాద్వేషాలను వ్యక్తీకరిస్తున్నారనే విషయాన్ని గ్రహించి, వారి నుంచి దూరంగా జరిగేందుకు ప్రయత్నించాలి. ●

కథా సమయం

ఒక యువకుడు, సూపర్‌మార్కెట్‌లో షాపింగ్ చేయసాగాడు. అతను ఏ వరుసక్రమంలో వెళుతూ, వస్తువులను వెదుకుతూ, తీసుకుంటున్నప్పటికీ, అతని వెనుకనే ఒక మహిళ రావడం జరుగుతోంది. అప్పుడప్పుడు ఇతనివైపే చూడసాగింది. కాసేపటి తరువాతే, ఆ యువకుడు ఈ విషయాన్ని అవగతం చేసుకున్నాడు.

ఆ మహిళకు సుమారు 35 యేళ్ళు ఉండవచ్చు. అయితే, వయస్సు తెలియని ఆకృతితో చాలా అందంగా కనిపించింది. ఆ యువకుడు సదరు మహిళను చూసి నవ్వాడు. అందుకు బదులుగా ఆమె కూడ నవ్వడంతో ఇద్దరి మధ్య ఓవిధమైన ఆకర్షణ మొదలయ్యింది. అతను చేతులతో జుట్టును సరిచేసుకున్నాడు; చేతిగుడ్డతో ముఖాన్ని బాగా తుడుచుకున్నాడు. ఈరోజు పాత జీన్స్‌ప్యాంటును ధరించానేననుకుంటూ కలత చెందాడు. అయినప్పటికీ ఆ మహిళ, ఇతనివైపు క్రీగంట చూడటాన్ని నిలుపలేదు.

షాపింగ్ ముగించి బిల్లును చెల్లించాల్సిన సమయం.

ఇతను వరుసక్రమంలో నిలబడివుండగా, హడావుడిగా దూసుకొచ్చిన ఆ మహిళ ఇతని ముందుకొచ్చి నిలబడి, ''నేను మాటిమాటికీ నీవైపే చూస్తూ వుండటం వలన నువ్వు నన్ను తప్పుగా అర్థం చేసుకునివుంటావు. కానీ, నావల్ల కావడం లేదు. నాకొక కొడుకు ఉండేవాడు. అచ్చం నీలాగే ఉంటాడు. నువ్వు తనకంటే అందంగా, తెల్లగా ఉన్నావు. తను పోయిన నెల అకస్మాత్తుగా ఒక యాక్సిడెంట్‌లో చనిపోయాడు''అంటూ కన్నీటి పర్యంతమైపోయింది.

ఆ యువకుని మనస్సులో ఇప్పటివరకు ఉన్న భావనలు మాయమైపోవడంతో ''క్షమించండి...నేను మీ గురించి తప్పుగా భావించలేదు''అని బదులిచ్చాడు అపరాధ భావనతో.

''ఈ అమ్మకు నువ్వొక సాయాన్ని చేయాలి. నేను వెళుతున్నప్పుడు 'గుడ్‌బై మమ్మీ'అని చెబితే చాలు. నీ మాటలు కూడ మా అబ్బాయి మాటలులాగానే ఉన్నాయి!''అని చెప్పింది. ఆ యువకుడు ఆమెతో అత్యంత ఆప్యాయతతో మాట్లాడుతుండగా, ఆమె కన్నీళ్ళను తుడుచుకుంటూ బయలుదేరింది. ఆమె అడిగినట్లుగా, ఆమె వెళుతున్నప్పుడు, ''గుడ్‌బై మమ్మీ''అని చెప్పాడు.

ఇతనికి బిల్లును అందించిన గుమాస్తా, ''ఐదువేల రూపాయలను చెల్లించండి''అని చెప్పాడు. ఆ యువకునికి కళ్ళు తిరిగినంత పనయ్యింది. ''నేను తీసుకున్న వస్తువులు వేయి రూపాయలకులోపే ఉంటాయి కదా?''అని అన్నాడు కోపంగా. ''మీ అమ్మే, తను కొనుక్కున్న వస్తువులకు కూడ మీరే డబ్బు చెల్లిస్తారని చెప్పి వెళ్ళింది''అని చెప్పడంతో, అతనికి తను మోసపోయిన విషయం అర్థమయ్యింది.

పొగడ్తల వర్షాన్ని కురిపిస్తూ మోసం చేస్తుండేవారి విషయంలో తగినంత హెచ్చరికతో ఉండాలి.

ప్రతి ఆదివారం దేవాలయంలో ప్రార్థన చేసేందుకు వస్తుండే భక్తులకు కొత్తగా వచ్చిన బోధకుడు ఒక పెద్దతలనొప్పిగా తయారయ్యాడు. ఎన్నో గంటలపాటు బోధనలు చేస్తూ ఇబ్బంది పెట్టసాగాడు. అతని బోధనలపట్ల భక్తులలో ఆసక్తి తగ్గిపోసాగింది. ఈ విషయాన్ని కొంతమంది సదరు బోధకుని చెవికి చేరవేశారు.

ఆ మరుసటిరోజే ఆ బోధకునికి ఓ కొత్త సహాయకుడు వచ్చాడు. అతని చేతిలో ఒక హుండీ. అప్పుడు సదరు బోధకుడు, ''దేవాలయం కోసం విరాళాలను సేకరిస్తున్నాము. మీరందరూ ఇచ్చే విరాళాలు వేయి రూపాయలను దాటినట్లయితే, నేను ఐదు నిముషాలు మాత్రమే బోధన చేస్తాను. ఐదు వందల రూపాయలుగా ఉన్నట్లయితే, అరగంటపాటు బోధన చేస్తాను. మీ విరాళాలు నూరు రూపాయలకు తక్కువగా ఉన్నట్లయితే, గంటకుపైగా బోధన చేయాలని అనుకుంటున్నాను''అని చెప్పి, తన సహాయకుని హుండీతో విరాళాలను సేకరించమని చెప్పాడు. సదరు సహాయకుడు హుండీని ఆడించసాగాడు. ఆలయానికి వచ్చిన భక్తులు గబ గబ

సైన్యానికి అవసరమవుతుండే వాహనాలు, ఆయుధాలను తయారు చేస్తుండే ఒక కర్మాగారం ఉన్నది. చుట్టూ విద్యుత్ తీగలతో కంచెలను కట్టి భద్రతను కల్పిస్తుండే ఒక ముఖ్యమైన కర్మాగారం. ప్రవేశద్వారం దగ్గర నిత్యం కాపలాదారులు కాపలా కాస్తూనే వుంటారు. ఒకరోజు ఏదో ఒక పని నిమిత్తమై వచ్చిన ఉన్నతాధికారి, ప్రవేశ ద్వారం దగ్గర నిద్రపోతోన్న కాపలాదారులను చూసి కోపంతో రెచ్చిపోయాడు. ''ఇకపై వీళ్ళను మాత్రమే నమ్ముతూ ఉండిపోతే లాభం లేదు. ఇకపై భద్రతకోసం వాసన చూసి గుర్తిస్తుండే కుక్కలను కూడ ఇక్కడ విధులను చేసేవిధంగా చేయండి''అంటూ ఆనతిచ్చాడు.

వెంటనే కొన్ని కుక్కలను తీసుకుని రావడం జరిగింది. ఆ కుక్కలు 24 గంటలపాటు ఆ కర్మాగార ప్రాంగణములో తమ విధులను నిర్వహించసాగాయి.

ఈ విషయమై సదరు ఉన్నతాధికారికి అమితమైన సంతోషం. ''ఈ కుక్కలను వాహన శోధనకు కూడ ఎందుకు ఉపయోగించ కూడదు?''అని ప్రశ్నించాడు. పలు ఊర్లనుంచి వస్తువులను ఎన్నో వాహనాలలో తీసుకుని రావడం జరుగుతుంటుంది. వస్తువులను దింపి, ఆ వాహనాలు తిరిగి వెళుతుంటాయి. అటువంటి సమయాలలో ఏమైనా ముఖ్యమైన వస్తువులు దొంగిలించబడ కూడదనే ఆందోళన. కానీ, ''కుక్కలకు ఏది దొంగిలించబడిన వస్తువు అని ఏవిధంగా తెలుస్తుంది? కొన్ని కొన్ని పనులను మనుషులు మాత్రమే చేయగలరు''అంటూ కొంతమంది అధికారులు వాదించారు.

''భద్రత పనులను చక్కగా చేస్తోన్న కుక్కలు, ఈ పనిని చక్కగా చేయలేవా?''అంటూ వాదించిన సదరు ఉన్నతాధికారి, సరిగ్గా అప్పుడు బయటకు వెళ్ళేందుకు సిద్ధంగానున్న లారీలోనికి ఒక కుక్కను ఎక్కించాడు. వేగాతివేగంగా లారీలోకి వెళ్ళిన ఆ కుక్క, అన్నివైపులా వాసన చూస్తూ, వాహనచోదకుని (డ్రైవర్) కేబిన్‌లోకి వెళ్ళి దేనినో లాగింది. చాలా సీరియస్‌గా దానిని పరీక్షించడంమొదలుపెట్టింది. తనక్రిందిఉద్యోగులవైపుగర్వాతిశయంతో చూసిన ఆ ఉన్నతాధికారి, వాహన చోదకుని కేబిన్‌లోకి తొంగి చూసి, అదిరిపడ్డాడు.

అక్కడ సదరు కుక్క వాహనచోదకుని ఆహారాన్ని తినడం కనిపించింది. ఆ విషయాన్ని సదరు అధికారి ఎదురుచూడలేదు.

అన్ని పనులను అందరూ చేయలేరన్నది నిజం!

విరాళాలను ఆ హుండీలో వేశారు. ఆరోజు వసూలు వేయిరూపాయలను దాటింది. ఆ తదనంతరం అదొక పద్ధతిగా మారిపోయింది. సదరు బోధకుడు, తను చెప్పినట్లుగానే, తన బోధనను ఐదు నిముషాలకు కుదించుకున్నాడు.

సంవత్సరాలు దొర్లిపోయాయి. ఒక ప్రార్థన రోజులో, సదరు బోధకుడు, తనకు బదలాయింపు జరగడం వలన వేరొక ఊరుకు వెళ్తున్నట్లుగా ప్రకటించాడు. ''వచ్చేవారం నేను సెలవు తీసుకుంటున్నాను. మీకోసం వేరొక కొత్త బోధకుడు వస్తాడు''అని చెప్పాడు. పలువురు పరిస్థితిని అర్థం చేసుకోకుండా చప్పట్లు కొట్టారు. ఆ బోధకుడు ఉలిక్కిపడ్డాడు.

ప్రార్థన ముగిసి, అందరూ ఇళ్ళకు వెళుతోన్న తరుణములో ఒక ముసలావిడ కన్నీటితో ఆ బోధకుని దగ్గరకు వచ్చింది. తను వేరే ఊరుకు వెళ్ళడం ఆ ముసలావిడను వేదనాభరితం చేస్తోందని భావించిన బోధకుడు, ''ఏడవకండి అమ్మా, కొత్తగా వస్తోన్న బోధకుడు నాకంటే అత్యుత్తముడు''అని చెప్పాడు. అందుకు ఆ ముసలావిడ, ఒక దీర్ఘశ్వాసను తీసుకుని వదిలి, ''ఒక్కొక్కరోజు ఈవిధంగానే చెబు

తున్నారు. కానీ, జరిగేవన్నీ వేరేవిధంగా ఉంటున్నాయే?''అని విచార వదనంతో పలికింది.

పదవితో ఆదాయాన్ని పొందేవారికి గొప్పతనం లభించదు. ●

ఘనత వహించిన వ్యక్తిగా మారేయండి!

అడవిలో నివసిస్తోన్న ఒక ఎలుక శోకసముద్రంలో మునిగిపోయింది. 'ఈ అడవిలో నేనుమాత్రమే పనికిమాలిన జీవిని' అంటూ వేదన పడుతుండేది. తన పరిస్థితిని మార్చుకోవాలనుకున్న ఆ ఎలుక, అడవిరాజు సింహం ముందుకెళ్ళి, ''నేను మీలాగ, రాజులాగ మారాలనుకుంటున్నాను. అందుకోసం ఏం చేయాలి మహారాజా?!''అని అడిగింది.

ఎలుక మాటలను విన్న ఆ సింహం బిగ్గరగా నవ్వింది. వెంటనే పెద్దగా గర్జించింది. అడవి అంతటా ఆ గర్జన ధ్వని ప్రతిధ్వనించడంతో, ఆ గర్జనను విన్న జంతువులన్నీ భయంతో పరుగులు పెట్టాయి. ''విన్నావా? ఈ స్వరం, ఆకారం నన్ను ఈ అడవికి రాజుగా మార్చేశాయి. ఈ లక్షణాలలో నీకు ఒక్క లక్షణం కూడ లేదే! నా కాలి వేలు సైజులో నున్న నీకు ఇటువంటి ఆశ తగునా?''అంటూ హేళనగా మాట్లాడింది సింహం. ఆ ఎలుకకు అవమానంగా అనిపించింది.

కన్నీటిపర్యంతమైపోతూ అక్కడ్నుంచి బయటపడిన ఎలుక, దారిలో జింకను చూసింది. ఆ జింకను కూడ ఇదే ప్రశ్న అడిగింది. ''నా కాళ్ళను చూశావా? ఎంత పొడవు! ఈ కాళ్ళ వలననే నేను సింహం కంటే వేగంగా పరుగెత్తుతుంటాను. ఈ సంగతి నీకు తెలుసా? ఇంత చిన్న కాళ్ళతో నువ్వేం చేయగలవు?''అని హేళనగా నవ్వింది జింక.

ఆ ఎలుక మరింత వేదనాభరితురాలైపోయింది. ఏడ్చి, ఏడ్చి మెల్లగా నడుచుకుంటూ వెళ్తుండగా, దానికి ఎదురుగా ఒక కోతి వచ్చింది. ఆ కోతిని చూసిన ఎలుక, ''నీలాగ నేను ఒక చెట్టు పైనుంచి ఇంకొక చెట్టుపైకి దూకినట్లయితే, ఈ అడవికి రాజును అయ్యేదాన్ని కదా?''అని ప్రశ్నించింది. ఎలుక మాటలను విన్న ఆ కోతి, ''నాకు పొడవైన తోక ఉంది. అందువలన గబగబ ఆ చెట్టు నుంచి ఈ చెట్టుకు దూకగలను. నీ తోకను చూడు. చాలా చిన్నదిగా, సన్నగా ఉంది. అది అసలు తోకే కాదు. ఆ తోకతో నువ్వేమీ చేయగలవు?''అంటూ ఆ ఎలుకను ఎగతాళి చేసింది.

ఆ తరువాత ఎలుక పరుగులు పెట్టుకుంటూ వెళ్ళి, కన్నంలోకి దూరింది. దానికి బయటకు వెళ్ళడమంటేనే అవమానంగా అనిపించసాగింది. చిన్న శరీరం, చిన్న చిన్న కాళ్ళు, సన్నటితోక అంటూ ఆ ఎలుకకు తన శరీరంలో ఏ ఒక్క భాగమూ నచ్చలేదు. 'ఈ అడవిలోని జంతువులన్నింటికీ ఏదో ఒక ప్రత్యేకత ఉంది. నాకు మాత్రమే ఎటువంటి ప్రత్యేకత లేదు'అని భావిస్తూ కన్నీటిపర్యంతమైపోయింది.

సరిగ్గా అప్పుడు, అడవి దద్దరిల్లేవిధంగా పెద్ద పెద్ద శబ్దాలు వినిపించసాగాయి. ఒకవేళ భూకంపం వస్తుందేమోననే భయంతో ఆ ఎలుక కన్నంలోనుంచి బయటపడింది. అప్పుడు దాని కంట్లో పడిన దృశ్యాలు విభ్రాంతిని కలుగజేశాయి. కొంతమంది వేటగాళ్ళు అడవిలోకి వచ్చి, సింహం, జింక, కోతి అంటూ మూడింటిని పట్టుకుని పెద్ద పెద్ద బోనులలో వాటిని బంధించారు. వాటిని అక్కడ్నుంచి తీసుకెళ్ళేందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నారు. బోనులలో బంధించబడిన ఆ మూడు జంతువులు బిగ్గరగా అరవసాగాయి.

ఆ వేటగాళ్ళు దూరంగానున్న తమ వాహనాన్ని తీసుకుని వచ్చేందుకు వెళ్ళినప్పుడు, ఆ ఎలుక ఆ బోనులవైపుకు పరుగెత్తుకుంటూ వెళ్ళింది. బోనుల ద్వారాలు తాడులతో కట్టివుండటాన్ని చూసిన ఆ ఎలుక, ఆ యా తాడులను తన పళ్ళతో కొరికివేసింది. తత్ఫలితంగా ఆ మూడు బోనుల నుంచి బయటపడిన సింహం, జింక, కోతి, అడవిలోకి పరుగులు పెడుతూ వెళ్ళిపోయాయి. ఈ తంతు అంతా ముగిసిన తదనంతరం, ఎలుక దగ్గరకు వచ్చిన సింహం, ''అడవికి రాజునే కాపాడిన నువ్వు ఒక నాయకుడవు అనే విషయాన్ని నిరూపించావు. సెభాష్''అంటూ పొగడ్తల వర్షాన్ని కురిపిస్తూ కృతజ్ఞతలను తెలియజేసింది. జింక, కోతి కూడ కృతజ్ఞతలను తెలియజేసుకున్నాయి. తన ప్రత్యేకత, తద్వారా లభించిన పొగడ్తలను చూస్తూ సంతోషములో మునిగిపోయింది ఆ ఎలుక.

ఒక్కొక్కరికీ ఈవిధంగా తమ యొక్క ప్రత్యేకత, గొప్పతనాన్ని అవగతము చేసుకునే సమయం ఎదురవుతుంటుంది. దీనిని మనమే రూపొందించుకోవచ్చు. అందుకు కొన్ని మార్గాలు :

❖ చిన్న చిన్నవిగా పలు విజయాలను మీరు సాధించివుండవచ్చు. ఆ యా సంఘటనలను గుర్తుకు తెచ్చుకోండి. ఆ యా సమయాలలో మీరు ఎంతటి ఆత్మవిశ్వాసంతో, ఉత్సాహంతో ఉన్నారనే విషయాన్ని గుర్తుకు తెచ్చుకోండి. అలాంటి ఆత్మవిశ్వాసంతో ఏ పనినైనా

ప్రారంభించండి. అన్ని పనులలో విజయాలను సాధిస్తూ, ఘనత వహించిన వ్యక్తిగా తగిన గుర్తింపును పొందండి. ఆ యా గుర్తింపులే మిమ్మల్ని విజయపథంవైపుకు నడిపిస్తుంటాయి.

❖ గాంభీర్యంగా నడవడం, నిటారుగా కూర్చోవడం, ఎదుటివారి కళ్ళల్లోకి చూస్తూ మాట్లాడుతుండటం అంటూ మీ యొక్క బాడీ లాంగ్వేజ్‌ను మార్చుకోండి. అది మీకు అందించే ఆత్మవిశ్వాసము అత్యంత బలమైనది. ఉద్యోగ అవకాశం, వ్యాపార ఒప్పందం, విక్రయాలు అంటూ దేనికోసమైనా, ఎవరిని కలుసుకుంటున్నప్పటికీ, ఇటువంటి బాడీలాంగ్వేజ్‌ను ప్రదర్శించండి. మీకు వరుసగా తగిన అవకాశాలు, విజయాలు లభిస్తుంటాయి.

❖ మీ దుస్తులు, పాదాలకు ధరించిన పాదరక్షలు, చక్కగా అలంకరించుకున్నవిధం అంటూ అన్నీ కలగలసి మీ యొక్క ఆకృతిని గౌరవనీయంగా మార్చేస్తుంటాయి. ఎట్టి పరిస్థితులలో ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ తగదు. అదేవిధంగా ఈ సమాజం ప్రప్రథమంగా ఒకరి ఆకృతిని చూస్తూనే మొదటి అంచనాను వేస్తుంటుంది.

❖ మీ యొక్క బలం ఏమిటి? ఏమేమి సాధనలు చేశారనే విషయమై ఒక పట్టికను వేయండి. అపజయం ఎదురైనప్పుడు, ఆ పట్టికను తీసి చూసుకోండి. ఈవిధముగా చేయడం వలన మీలోని నిరాశావహ భావనలు తొలగిపోయి, మీ మనస్సంతా ఆశావహ భావనలతో నిండిపోతుంటుంది. సాధనలను తలుచుకుంటూ గొప్పగా భావించడంతోపాటు, మన బలంతో ఇంకా ఏమేమి సాధించగలమనే విషయాలను గురించి ఆలోచించేందుకు కుదురుతుంది.

❖ 'నా సాధనలను, విజయాలను ఎదుటివారు చూసి పొగడుతుంటారు'అంటూ నేటి పరిస్థితులలో ఎదురుచూసేందుకు కుదరదు. మీ గురించి మీరే చెప్పాలి. స్నేహితులతో చెప్పండి, సామాజిక మాధ్యమాలలో మీ యొక్క సాధనలను గురించి వ్రాయండి. తద్వారా లభిస్తుండే అభినందనలు మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంటాయి. సదరు అందించే శక్తితో ముందుకు పురోగమిస్తుంటారు.

❖ తప్పులు జరగడమనేది సహజం. తప్పులను, అపజయాలను తలుచుకుంటూ కృంగిపోకూడదు. తనను తానే దండించుకోవడం సరికాదు. 'నేను ఈ పనిని తప్పుగా చేశాను. అయినప్పటికీ దీనిని సరిదిద్ది, నేను తప్పకుండా గెలుస్తాను'అనే దృఢనిశ్చయంతో, ఆ యా వేదనల నుంచి బయటపడేందుకు ప్రయత్నించండి.

❖ ఇబ్బందికరమైన పరిస్థితులలో అలసట చెందవద్దు. 'ఈ విషయం కఠినమైనదే. అయినా, దీనిని ఏవిధంగా ముగించి జయించాలనే విషయం నాకు అర్థమయ్యింది'అంటూ మీ మనస్సులో చెప్పుకోండి. ఖచ్చితంగా విజయం మీదే!

❖ ఏ ఒక్కరూ మీకు తగిన ఆదరణ చూపించకపోయినప్పటికీ, మిమ్మల్ని మీరే ఉత్సాహపరుచుకోండి. మన ఎదురుచూపులు కొన్నిసార్లు నెరవేరకపోవచ్చు. అనుకున్నట్లుగా కొన్ని కొన్ని పనులు జరుగకపోవచ్చు. అయితే అలసటతో మీ ప్రయత్నాన్ని నిలిపివేయరాదు. అన్ని మార్గాలు తేలికైనవి కాదు. మీరు ఎన్ని సమస్యలను ఎదుర్కొని జయించారనే విషయాన్ని అనుసరించే మీ యొక్క ఘనత ఉంటుంది. ఇందుకు విజేతల జీవితాలే తగిన ఉదాహరణలు. ●

గొప్పతనాన్ని వెదుకరాదు!

పూర్వకాలంలో జరిగిన యుద్ధాలలో ఒక పద్ధతి పాటించబడుతుండేది. ఒక యుద్ధంలో విజయాన్ని సాధించగానే, సదరు విజయాన్ని సాధించిన రాజులకు, సైనిక అధికారులకు తగిన మర్యాదలతో కూడిన వేడుకలు జరుగుతుండేవి. విజయాన్ని సాధించి, స్వదేశానికి చేరుకోగానే, వారి యొక్క రథాలన్నీ వరుసక్రమంలో నిలుపబడతాయి. రథాలపైనుంచి క్రిందికి దిగగానే, నేలను తాకి నమస్కరించిన రథసారథులు మోకరిల్లి ఉంటుంటారు. అనంతరం మహారాజులు రథాలపైనుండి క్రిందికి దిగగానే, నేలను తాకి నమస్కరించిన రథసారథులు, తమ మహారాజులకు పుష్పమాలలను వేసి, విజయఘోషను పెడుతుంటారు. తమ విజయంలో పాలుపంచుకున్న రథసారథులకు సదరు మహారాజులు నమస్కరించి, బహుమతులను అందిస్తుంటారు.

కురుక్షేత్ర సంగ్రామంలో విజయాన్ని సాధించిన పాండవులకు విజయోత్సవం జరిగింది. ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడుల రథాలు వరుసగా నిలబడగా, వేడుక ప్రారంభమయ్యింది. రథసారథులతోపాటు ప్రజలు కూడ విజయఘోషలు పెడుతుండగా, ఆ ప్రాంతమంతా ఆనందమయంగా మారిపోయింది.

ప్రప్రథమంగా ధర్మరాజుకు, అనంతరం భీమునికి రథసారథులు ప్రణమిల్లి, పువ్వులదండలను వేసి ముగించారు. ఆ తదనంతరం అర్జునుని వంతు. 'ఎవ్వరికీ లభించని గౌరవం నాకు లభించబోతోంది. శ్రీకృష్ణ భగవానుడే నాముందు మోకరిల్లి గౌరవించబోతున్నాడు'అనుకుంటూ అర్జునుడు సంతోషంతో రథంపై కూర్చునివున్నాడు. అయితే శ్రీకృష్ణ భగవానుడు రథంపైనుంచి క్రిందికి దిగలేదు. ''అర్జునా, ఈ రథం మాత్రం మన సంప్రదాయానికి తగదు. ముందుగా నువ్వు రథంపైనుంచి కిందికి దిగు''అని చెప్పాడు శ్రీకృష్ణ భగవానుడు. తన సోదరులకు లభించిన గౌరవమర్యాదలు తనకు లభించడం లేదనే వేదనతో రథంపైనుంచి క్రిందికి దిగేడు అర్జునుడు.

అర్జునుడు రథంపైనుంచి క్రిందికి దిగగానే, శ్రీకృష్ణ భగవానుడు కూడ రథంపైనుంచి క్రిందికి దిగాడు. మరుక్షణమే ఆ రథం మంటలలో కాలిపోయింది. అందరూ విభ్రాంతికి లోనయ్యారు. ''అర్జునా, శత్రువులు నిన్ను లక్ష్యంగా పెట్టుకుని,ఈ రథంపైకి విసిరిన దుష్టశక్తులన్నింటినీ

దేనిలో ఉన్నది గొప్పతనము?

మధ్య అమెరికాకు చెందిన హోండురాస్ దేశంలో గత 1930 వ సంవత్సరంలో చోలుటెకా నదిపై ఒక వంతెన నిర్మించబడింది. 'ఇంతటి పెద్ద వంతెన మధ్య అమెరికాలో లేదు'అనే స్థాయికి పేరు ప్రఖ్యాతులను పొందింది. అమెరికా ఆర్థిక సాయంతో నిర్మించబడిన ఆ వంతెన, ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలనైనా చక్కగా తట్టుకోగలదని చెప్పబడింది.

1998 వ సంవత్సరంలో ఒక పెద్ద తుఫాను తాకిడికి ఇతర వంతెనలు, కట్టడాలు మరియు రహదారులు ధ్వంసమైపోయినప్పటికీ, చోలుటెకా వంతెన దృఢంగా నిలబడింది. అయినప్పటికీ దానిని ప్రజలు ఉపయోగించడానికి కుదరలేదు. అది నిరుపయోగంగానే మిగిలిపోయింది. ఎందుకు? ఆ వంతెన వైపుకు వెళ్ళే రహదారులన్నీ చోలుటెకా ఉధృత ప్రవాహానికి ధ్వంసమైపోయాయి. ఆ తుఫాను తాకిడికి చోలుటెకా నది కూడ వేరే దిశవైపుకు ప్రవహించసాగింది.

దారుణమైన తుఫాను తాకిడులను తట్టుకుని నిలబడినప్పటికీ, చోలుటెకా వంతెన ఎందుకూ పనికిరానివిధంగా మారిపోయింది. ఆ నదే, తన మార్గాన్ని మార్చుకున్నప్పుడు, ఆ వంతెన ఇకపై ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడదని వదలివేయబడింది.

నిర్వహణకు సంబంధించిన పాఠాలను చెబుతుండే ఉపాధ్యాయులు, ఈ వంతెననే ఒక అత్యుత్తమ ఉదాహరణగా చెబుతుంటారు. 'ఒకరు ఎంతటి దృఢచిత్తంతో ఉన్నప్పటికీ, ఎటువంటి సమస్యలను ఎదుర్కొని, బయటపడినవారైనప్పటికీ, కాలానికి తగినవిధంగా తమను తాము మార్చుకోలేకపోయినట్లయితే, అతను నిరుపయోగంగా ఉండిపోతుంటాడు'అనేదే చోలుటెకా వంతెన మనకు నేర్పిస్తోన్న పాఠం.

కాలానికి తగిన మార్పులను దాటుకుని నిలబడగలుగుతున్నామనేది గొప్పతనం కాదు. ఆ యా మార్పులకు తగినవిధంగా మనలను మనం సిద్ధపరుచుకుంటున్నామనే విషయమే ఘనత వహించే గొప్ప విషయం.

అడ్డగించాను. సారథిగా నేను ఈ రథంపై కూర్చున్నంతవరకు అవి నిస్తేజంగా ఉండిపోయాయి. ఒకవేళ, మన సంప్రదాయం కోసం నేను ముందుగానే రథంపైనుంచి క్రిందికి దిగివున్నట్లయితే, రథంతోపాటు నువ్వు కూడ అగ్నికి బలైపోయివుండేవాడివి. నిన్ను కాపాడేందుకే, ముందుగా నిన్ను రథంపైనుంచి క్రిందికి దిగమని చెప్పాను.

అయితే, నీకు రథసారథిగా పని చేసిన నేను, నీకు ప్రణమిల్లి, నిన్ను నమస్కరించేందుకు వెనక్కి తగ్గుతున్నట్లుగా నువ్వు భావించావు. నా పనులన్నింటికీ వెనుక ఏదో ఒక కారణం ఉంటుందనే విషయాన్ని నీకు అవగతం చేశాను. అయితే గొప్పదనం కోసం నీ మనస్సు ఎదురుచూస్తోంది. అనవసరమైన గొప్పతనం కోసం నీ మనస్సును ఆందోళనాభరితం చేయవద్దు. నువ్వు ఆశించినట్లుగానే, ఇప్పుడు నీకు ప్రణమిల్లి, సత్కరించేందుకు నేను సిద్ధముగా ఉన్నాను'' అంటూ మోకరిల్లేందుకు సిద్ధపడుతోన్న శ్రీకృష్ణ భగవానుని దగ్గరకు ఉరుకులు, పరుగులతో చేరుకున్న అర్జునుడు, శ్రీకృష్ణుని పాదాలపై పడి ప్రణమిల్లాడు. ఆవిధంగా శ్రీకృష్ణ భగవానుడు అర్జునుని ఘనతను పెంచాడు.

ఏది గొప్పతనము!

- జీవితంలో ఎదురవుతుండే అన్ని సమస్యలను, కష్టనష్టాలను భరిస్తూ, ఎటువంటి పరిస్థితులలోనైనా చిరునవ్వులతో ఎదుర్కోవడమే గొప్పతనము!

- మనం తప్పు చేయని సందర్భాలలో కూడ ఎదుటివారి మనస్సులను కష్టపెట్టకుండా ఉండేందుకు ఎటువంటి సంకోచం లేకుండా క్షమాపణ అడగటం గొప్పతనము.
- మన మనస్సులను గాయపరుస్తుండేవారు, కావాలని ద్రోహం చేస్తుండేవారు, మనకు నష్టాలను ఏర్పరిచినవారు అంటూ అందరినీ మన్నించి, దాటుకుని వెళ్ళడమే గొప్పతనము.
- లభించేది విజయమో, అపజయమో, ఎటువంటి సందర్భంలోనైనా అవిరళ కృషిని చేయడమే గొప్పతనము.
- భయానక సందర్భాలను ఎదుర్కొన్నప్పటికీ, ఆ భయాన్ని వ్యక్తీకరిస్తూ, మన చుట్టూవున్నవారిని ఆందోళనలో ముంచివేయకుండా ధైర్యంగా నటిస్తూ, అందరి మనస్సులలో విశ్వాసాన్ని కలిగించడం గొప్పతనము. ఆవిధంగా చేయడం ద్వారా మీ మానసికబలాన్నీ వృద్ధి చేసుకుంటుంటారు.
- ఆప్యాయతానురాగాలు ప్రతిఫలముగా లభించకపోయినప్పటికీ, అందరికీ నిబంధనలు లేని ఆప్యాయతానురాగాలను పంచడం గొప్పతనము. ఆవిధమైన ప్రవర్తన సమాజములో మంచి పేరుప్రఖ్యాతును అందిస్తుంటుంది.
- పరిచయం లేని వ్యక్తులకు కూడ తగిన సాయాలను చేయడం, ముఖాముఖి పరిచయం కూడ లేని వ్యక్తుల జీవితాలలో గొప్ప మార్పులను కలిగించడం గొప్పతనము.

కొన్ని కొన్ని బహిరంగ సభలకు హాజరవుతుండేవారికి ఒక విషయం అవగతమవుతుంటుంది. ఆ యా సభలలో ప్రసంగిస్తుండేవారిలో కొంతమంది, తమను గురించి గొప్పగా చెప్పుకుంటూ, అదేసమయంలో ఇతరులను కించపరుస్తూ మాట్లాడేందుకు ఏమాత్రం వెనక్కి తగ్గరనేదే ఆ విషయం. ఆ తప్పిదాన్ని వారు ఏమాత్రం అవగతం చేసుకోకుండా, తమ ప్రసంగాన్ని కొనసాగిస్తుంటారు. ఇతరులను గురించి తక్కువచేసి మాట్లాడుతూ, తమ గురించి గొప్పలను చెప్పుకుంటుండే ఈ వైఖరిని ఆవిధంగానే కొనసాగించడం తప్పు.

ఎవరి గొప్పదనాన్ని గురించి మాట్లాడాలి ?

ఒక కోటను చిన్నదిగా చేయాలంటే, దాని ప్రక్కనే అంతకంటే ఒక పెద్ద కోటను నిర్మించాలనేది గణిత పాఠం. అయితే అది ఖచ్చితంగా జీవితపాఠం కాదు! ఇతరులను తక్కువ చేసి మాట్లాడుతూ, మన గురించి గొప్పలను వల్లించడం సరికాదు. అది ప్రకృతిధర్మం కాదు. 'నేను తినే ఆహారమే గొప్పది. ఇతరులు తినే ఆహారం ఎందుకూ పనికిరాదు'అంటూ ఆహారం గురించి తప్పుగా మాట్లాడటం తగదు. నా గ్రామం, నా దేశం గొప్పవి అని చెప్పుకుంటూ ఇతర గ్రామాలను, దేశాలను గురించి తక్కువచేసి మాట్లాడటం తప్పు. మా సంప్రదాయం గొప్పది, మా పండుగలే ఉన్నతమైనవి, మా సంస్కృతిలాగ ఈ ప్రపంచంలో ఏదీ లేదని మాట్లాడుతుండటం సరైన పద్ధతి కాదు.

ఏ విషయంలోనైనాసరే, పోల్చుతూ మాట్లాడుతుండటం తప్పు. మానవసంబంధాలలో ఏవిధంగా చూసినప్పటికీ, ఆవిధంగా పోల్చుతూ మాట్లాడుతుండటం తప్పు. అయితే 'నాకంటే అతను ఏమంత గొప్ప?'అంటూ వాగ్వివాదాలు చేసేవారూ ఉంటుంటారు. 'ఈ బంధం కొనసాగాలంటే, ఆ బంధాన్ని వదిలెయ్'అంటూ ఆనతిని ఇచ్చేవారూ ఉంటుంటారు. తత్ఫలితముగా కొంతమందికి పెళ్ళికి ముందు ఒకవిధమైన జీవితం, పెళ్ళికి తరువాత ఒకవిధమైన జీవితం అంటూ ఉంటుంటుంది.

బంధాలలో ఎక్కువగా చర్చనీయాశంగా మారుతుండేది, 'అమ్మా లేక భార్యా...ఎవరు ముఖ్యం?'అనే వాగ్వివాదం. ఈ వాగ్వివాదానికి ఒక ముగింపు అంటూ ఉండదు. ఒక కళాశాలలో వాక్చాతుర్యాన్ని అభివృద్ధిపరిచేందుకు, చక్కగా మాట్లాడగలిగే విధానాన్ని అభివృద్ధిపరిచేందుకు ఒక సభను నిర్వహించడం జరిగింది. 'తల్లి, భార్య - వీళ్ళిద్దరిలో ఎవరు గొప్పవారు?'అనేది చర్చనీయాంశం. కళాశాల విద్యార్థులలో 'భార్య'ను గురించి మాట్లాడగలిగేవారు ఎవరుంటారు? 'అమ్మ' గొప్పదనాన్ని గురించి మాట్లాడేందుకే ఎక్కువమంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఒక జట్టు మాత్రమే బలంగా ఉండటమనేది క్రీడలలో ఏమంత ఆసక్తిగా అనిపించదు. సభలలో కూడ ఆసక్తికరముగా ఉండదు. కాబట్టి ఒక అధ్యాపకుడు విద్యార్థులు అందరినీ పిలిచాడు. అటువైపునుంచి వాదన చేయమని అడిగాడు. ''ఈ పోటీలో అమ్మ గురించి మాట్లాడుతూ, భార్యను తక్కువ చేసి మాట్లాడితేనే గెలిచేందుకు కుదురుతుంది. ఓడిపోయేవైపు మేమెందుకు వాదించాలి సార్'' అంటూ తమ అభిప్రాయాలను వ్యక్తీకరించారు సదరు విద్యార్థులు.

అధ్యాపకుడు సహజంగా విద్యార్థులవైపుకు చూశాడు. ''మీరు ఓడిపోతారనే విషయం తెలుసు. కాసేపు కాలక్షేపం కోసమైనా చర్చ జరగాలి కదా? ఏ ఒక్కరూ ముందుకు రాకపోతే ఎలాగ?''అంటూ విసుగ్గా అడిగాడు. వెంటనే ఒక విద్యార్థి లేచి నిలబడి, ''ఆ విషయమై నేను వాదిస్తాను సార్. అమ్మ గొప్పతనాన్ని గురించి ఎంతమంది అయినాసరే మాట్లాడనీయండి. నేను ఒక్కడిగానే వాళ్లతో వాదిస్తాను'' అని అన్నాడు. ఆ తరగతిలోని విద్యార్థులందరూ అతడిని చూస్తూ హేళనగా నవ్వారు. కారణం, అతను తోటి విద్యార్థులతోనే సరిగ్గా మాట్లాడలేకపోతుంటాడు. 'వీడు వేదికపైకి ఎక్కి, మైక్ పట్టుకుని మాట్లాడతాడట'అంటూ ఎగతాళి చేసారు. అధ్యాపకునికి వేరేమార్గం గోచరించలేదు. ఆ విద్యార్థి పేరును నమోదు చేశాడు.

సదరు చర్చలో వరుసగా ఐదుగురు మైక్ పట్టుకుని 'అమ్మ'గొప్ప తనాన్ని గురించి మాట్లాడారు. 'అమ్మ' సెంటిమెంట్ నచ్చనివారు ఎవరు ఉంటారు? అమ్మ యొక్క త్యాగాలను గురించి వారు ప్రసం గించినప్పుడు, ఆ ప్రాంగణమంతా కరతాళధ్వనులతో మారుమ్రోగి పోయింది. అదేవిధంగా వాళ్ళందరూ భార్యామణి యొక్క చేష్టలను గురించి ఎగతాళి చేస్తూ మాట్లాడారు. సాధ్యమైనంతవరకు భార్యా మణి గుణగణాలను తక్కువ చేసి మాట్లాడటం జరిగింది. అందుకు ప్రేక్షకాదరణ లభించింది. 'అమ్మ మాత్రమే అత్యుత్తమరాలు'అంటూ తీర్పు చెప్పేందుకు వెనుకాడలేని పరిస్థితి.

చివరగా ఆ విద్యార్థి వేదికపైకి చేరుకున్నాడు. అందరూ అతని వైపు దయనీయంగా చూశారు. ఓడిపోయేవైపు నుంచి వచ్చిన ప్రతి నిధి కదా! అయితే ఆ విద్యార్థి మాత్రం తనను గురించి ఆవిధంగా భావించలేదు. మైక్‌ను చేతులతో పట్టుకుని, ''నేను భార్య యొక్క గొప్ప దనాన్ని వివరించి చెప్పేందుకు, తల్లిని గురించి ఒక్కమాట కూడ అవమానకరంగా మాట్లాడను. అది ధర్మం కాదు. భార్య గురించి గొప్పగా చెప్పేందుకు, తల్లిని కించపరుస్తూ మాట్లాడకూడదు''అని చెప్పిన సదరు విద్యార్థి, భార్యామణి గొప్పతనాన్ని గురించి చెప్పడం మొదలుపెట్టాడు.

❖ ప్రపంచంలో ప్రప్రథమంగా రూపొందిన బంధం భార్యా భర్తల బంధమే. ప్రపంచంలో ప్రప్రథమంగా సృష్టించబడిన స్త్రీ - పురుషుడు గృహస్థ జీవితములో కలసిపోయి కుటుంబం అనే ఒక వ్యవస్థను రూపొందించారు. ఆ మొదటి మహిళే (భార్య) పిల్లలను కనడం ద్వారా అమ్మగా మారింది. మానవజాతి పెరిగేందుకు 'భార్య' అనే గుర్తింపుతోనున్న ఆ మొదటి మహిళే కారణం. అన్ని బంధాలకు ప్రధానమైన ఆధారం భార్యాభర్తల బంధమే. ఆ బంధమే మానవ జాతి మనుగడకు ప్రధాన కారణం.

❖ ఒక తల్లి, మొట్టమొదట భార్య అనే అంతస్తును పొందిన తరువాతే అమ్మగా మారుతున్నారు. మంచి అమ్మగా ఉండేందుకు ముందుగా ఒకరు మంచి భార్యగా ఉండాలి.

❖ ఒకరు చనిపోయిన తరువాత, వారి ఛాయాచిత్రానికి తగిన పూజలు చేస్తుంటారు పిల్లలు. అప్పుడు ఏ మనిషి అయినా తన భార్యతోపాటే ఛాయాచిత్రంలో కనిపిస్తూ వందనాలను పొందడం జరుగుతుంది. వేరే ఏ ఒక్క బంధానికి అక్కడ అవకాశం ఉండదు.

❖ ఏమాత్రం పరిచయంలేని వ్యక్తికి భార్యగా మారిపోతుండే ఒక మహిళ, తన కుటుంబాన్ని వదిలి, తను పుట్టి, పెరిగిన ఊరును వదిలి, వేరే ఎక్కడో జీవితాన్ని కొనసాగించడం జరుగుతుంటుంది. ఆ కుటుంబంలో ఒక మనిషిగా కలసిపోవడం జరుగుతుంటుంది. మన అక్కాచెల్లెళ్ళు కూడ రేపు ఇదేవిధంగా జీవించబోతున్నారు. ఇంతకంటే పెద్ద త్యాగం వేరే ఏముంది?

❖ అమ్మ గొప్పతనాన్ని గురించి మాట్లాడుతుండేవారందరూ మన అమ్మ జయించాలని కోరుకుంటుంటారు. 'అమ్మ'అంటే 'మా అమ్మ'అని భావిస్తుంటారు. భార్య అంటే 'భవిష్యత్తులో నాకు తోడుగా రానున్న మహిళ' అని భావిస్తుంటారు. నేను ఆవిధంగా మాట్లాడటం లేదు. భార్య గొప్పదనాన్ని గురించి నేను ముందుగా చెప్పదలుచు కున్నది మీ నాన్నగారి యొక్క భార్యను గురించిన గొప్పదనాన్నే. భార్యగా, అమ్మగా త్యాగాలను చేస్తుండేది ఒకే స్త్రీ!

ఆ విద్యార్థి తన ప్రసంగాన్ని ముగించిన తదనంతరం, కరతాళ ధ్వనులు మ్రోగుతూనేవున్నాయి. చివరగా ఆ విద్యార్థే సదరు చర్చలో గెలిచాడు. స్త్రీ ఔన్నత్యాన్ని చక్కగా వివరించి చెప్పాడు. ●

ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినీవిద్యార్థులు, స్నేహబృందం... మన జీవితాన్ని తీర్చిదిద్దడంలో ఈ ముగ్గురికీ ఒక పెద్దభాగం ఉంటుంటుంది. ఘనత వహించిన ఈ ముగ్గురు గురించిన సంఘటనలు...

ఘనత వహించిన ముగ్గురు!

ఒక వేడుకలో తన పాత అధ్యాపకులను కలుసుకున్నాడు ఒక విద్యార్థి. ‘‘అయ్యా, నేను మీ యొక్క పూర్వవిద్యార్థిని. నేను గుర్తున్నానా?’’అని అడిగాడు. అందుకు సదరు అధ్యాపకుడు సందిగ్ధతతో, ‘‘నాకు గుర్తులేదు’’అని చెప్పి, ‘‘అయితేనేమి? నిన్ను కలుసుకోవడం సంతోషం. ప్రస్తుతం ఏమి చేస్తున్నావు?’’అని అడిగాడు. ఆ యువకుడు ‘‘నేను ఉపాధ్యాయునిగా ఉన్నాను’’అని బదులిచ్చాడు. ‘‘అలాగా...నిన్ను ఉపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించమని ప్రోత్సహించినది ఎవరు?’’అంటూ సదరు ఉపాధ్యాయుడు ప్రశ్నించగా, ఆ యువకుడు, ‘‘మీరే అయ్యా’’అని జవాబు చెప్పాడు. సదరు ఉపాధ్యాయుడు ఆశ్చర్యంతో ‘‘ఎలాగ?’’ అని అడిగాడు.

‘‘నేను మీకు ఒక కథ చెప్పేదా అయ్యా’’అంటూ ప్రారంభించాడు ఆ యువకుడు. ‘‘ఒకరోజు నా క్లాస్‌మేట్, ఒక ఖరీదైన గడియారాన్ని తగిలించుకుని వచ్చాడు. దానిని ఎలాగైనా సొంతం చేసుకోవాలని ఆశించాను. భోజనం చేస్తున్నప్పుడు, వాడు తన గడియారాన్ని తీసి, జేబులో పెట్టుకున్నప్పుడు, చాకచక్యంగా ఆ గడియారాన్ని దొంగిలించాను. వాడు తరగతి గదిలోకి రాగానే, తన జేబులో చేయిని పెట్టి, అదిరిపడి, తన గడియారం కనబడలేదంటూ మా ఉపాధ్యాయునికి ఫిర్యాదు చేశాడు.

ఆ ఉపాధ్యాయుడు వెంటనే తరగతి గది తలుపులను మూసివేశాడు. నాకు ఏం చేయాలో తోచలేదు. అవమానంగా అనిపించింది. ఎవరైనా శోధన చేస్తే దొరికిపోతామేననుకుంటూ కలత చెందాను. అప్పుడు మా ఉపాధ్యాయుడు, ‘‘విద్యార్థులూ, అందరూ వరుసక్రమంలో నిలబడి, కళ్ళు మూసుకుని నిలబడండి’’అంటూ గట్టిగా చెప్పారు. మా ఉపాధ్యాయుడే వరుసగా నిలబడిన మా జేబులలో చేతులను పెట్టి శోధన చేయసాగారు. నా జేబులో వెదికారు. గడియారాన్ని తీసుకున్నారు. అయితే విద్యార్థులందరూ కళ్ళను మూసుకుని ఉన్నందువలన ఏ ఒక్కరికీ ఈ విషయం తెలియదు. తరువాత ఆ గడియారాన్ని, దాని సొంతదారునికి అప్పగించారు. అయితే దానిని గురించి నన్ను ఒక్కమాట కూడ అడగలేదు. వేరెవ్వరికీ ఈ విషయాన్ని గురించి చెప్పలేదు.

మీరే ఆ ఉపాధ్యాయులు. దొంగ, మోసగాడు అంటూ నన్ను తిడుతూ, బెత్తంతో కొట్టకుండా నన్ను మన్నించారు. నా గౌరవాన్ని కాపాడారు. ‘తప్పు చేసినవారిని ఒక అధ్యాపకుడు ఈవిధంగా కూడ మన్నించడమా?’అంటూ ఆశ్చర్యపోయాను. దీనినే నా జీవితంలో పాటించాలనుకున్నాను. ఇప్పుడు నేను గుర్తుకొచ్చానా మాస్టారుగారూ?’’ అంటూ ఆ యువకుడు ప్రశ్నించాడు.



అప్పుడు సదరు అధ్యాపకుడు, ''ఇప్పుడు కూడ నాకు ఏ విషయమూ గుర్తులేదు. తప్పు చేసిన విద్యార్థిని చూసి, ఎటువంటి దండన ఇవ్వకూడదనే భావనతో, నేను కూడ కళ్ళు మూసుకునే మీ అందరి జేబులను వెదికాను''అని బదులిచ్చాడు.

ఒక అధ్యాపకురాలు, తన విద్యార్థినులకు ఒక పరీక్షను పెట్టింది. ఎక్కువ మార్కులను పొందిన విద్యార్థినికి బూట్లు బహుమతిగా అందించబడతాయని చెప్పింది. విద్యార్థినులు అందరూ ఉత్సాహంతో ఆ పరీక్షను వ్రాశారు. ఉపాధ్యాయిని, సదరు జవాబు పత్రాలను పరిశీలించగా, అందరూ సరైన జవాబులను వ్రాయడంతో, అందరికీ ఫస్ట్ మార్కులే!

వారిలో ఎవరికి బహుమతిని అందివ్వాలనే విషయంలో సందిగ్ధత. ఆ తరువాత అందరూ విద్యార్థినులను, తమ తమ పేర్లను ఒక చీటిలో వ్రాసి, మడతపెట్టి అక్కడున్న ఒక డబ్బాలో వేయమని చెప్పింది. విద్యార్థినులందరూ తమ పేర్లను చీటీలలో వ్రాసి, పెట్టెలో వేసిన తదనంతరం ఆ ఉపాధ్యాయిని సదరు పెట్టెను అటు ఇటు కదిలించి, అందులోనుంచి ఒక చీటిని తీసింది. ఆ చీటీలో 'సుధ'అనే విద్యార్థిని పేరు వ్రాయబడివుంది. ఆ ఉపాధ్యాయినికి అమితమైన సంతోషం. సుధ, ఆ తరగతిలోని విద్యార్థినులలో చాలా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని. కాళ్ళకు చెప్పులే లేకుండా పాఠశాలకు నడుచుకుంటూ వస్తుంటుంది. సరైన విద్యార్థినికే బహుమతిని అందజేయబోతున్నాననుకుంటూ సంతోషించింది. ఆ విద్యార్థినికి కూడ అమితమైన ఆనందం.

తరగతి సమయం ముగియగానే, విశ్రాంతి గదికి చేరుకున్న ఆ ఉపాధ్యాయిని, సహ ఉపాధ్యాయినులకు ఈ విషయాన్ని చెప్పింది. గభాల్న సందేహంతో, ఆ పెట్టెలోనున్న మిగతా చీటీలను కూడ తీసి ఒక్కొక్కటిగా చూసింది. అందరూ విద్యార్థినులు తమ పేర్లను వ్రాయకుండా, 'సుధ' పేరును మాత్రమే వ్రాశారు. ఇతరులపట్ల తగిన అక్కరతోనున్న తన విద్యార్థినుల మానసికభావనలను అర్థం చేసుకున్న ఆ ఉపాధ్యాయిని కళ్ళల్లో ఆనందభాష్పాలు.

తన స్నేహితుని ఇంట్లో జరుగుతోన్న విందుకు హాజరయ్యాడు రమేష్. పాఠశాలలో చదువుతోన్న తన కుమారుడిని కూడ వెంట తీసుకెళ్ళాడు. విందుకు ముందు సూప్ అందించబడింది. అప్పుడు సూప్ కప్పు, చేతులలోనుంచి జారి కింద పడి పగిలిపోయింది.

ఆ శబ్దాన్ని విని, లోపలినుంచి పరుగులు పెట్టుకుంటూ వచ్చాడు స్నేహితుడు. కప్పు పగిలిపోయివుండటాన్ని చూసిన అతను, ''అందమైన ఈ కప్పును చైనా నుంచి తీసుకుని వచ్చాను. ఇదెలా పగిలిపోయింది?''అంటూ వేదనతో అడిగాడు. అందుకు రమేష్, ''నా చేయి తగిలి కిందపడి పగిలిపోయింది''అని విచార వదనంతో చెప్పాడు. అందుకు సదరు స్నేహితుడు, ''ఫర్వాలేదు, వదిలెయ్''అని చెప్పాడు.

విందు ముగిసిన తరువాత ఇంటికి తిరుగు ప్రయాణమవుతున్నప్పుడు రమేష్‌ను, అతని కుమారుడు, ''ఆ కప్పు పైన మీ చేయి పడనేలేదు కదా నాన్నా? మరెందుకు మీరు, మీ చేయి తగిలి అది కింద పడినట్లుగా ఒప్పుకున్నారు?''అని ప్రశ్నించాడు.

''నిజమే. ఆ కప్పును తీసుకొచ్చింది నా స్నేహితుని కూతురు. తను సరిగ్గా పెట్టకపోవడంతో ఆ కప్పు కింద పడి పగిలిపోయింది.ఈ నిజాన్ని నా స్నేహితునికి చెబితే, ఖచ్చితంగా తన కూతురుపై కోపగించుకుంటాడు. ఆ తరువాత అతని కూతురుకు నాపట్ల విరక్తి భావన కలుగుతుంది. మెల్లగా మా స్నేహబంధంలో పగుళ్ళు ఏర్పడతాయి. బంధాలు బ్రద్దలైపోకుండా ఉండేందుకు అప్పుడప్పుడు ఈవిధంగా చిన్న చిన్న అబద్ధాలను చెప్పడం తప్పనిసరి. బంధాలను గౌరవించడం గొప్పతనం''అని తన కుమారునికి వివరించి చెప్పాడు రమేష్.

●

రామ్‌రాజ్ కాటన్ భారతీయ సంస్కృతి

తేటతెలుపు

| భావనలు |

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 2

మే, 2025

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

కె.ఆర్. నాగరాజన్

సంపాదకుడు

టి.జె. జ్ఞానవేల్

కార్యనిర్వాహక సంపాదకుడు

ఐ. అరుణ్

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ

తరు మీడియా (ప్రై) లిమిటెడ్

నెం : 10/55, రాజు స్ట్రీట్,

వెస్ట్ మాంబళం, చెన్నై - 600033.

email: contacttharu@gmail.com

ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.

Published by

K.R. NAGARAJAN

Published from

10, Sengunthapuram, Mangalam Road

TIRUPUR-641604, TAMILNADU

Phone No : 0421- 4304106

Cell No : 98422 74137

గొప్పతనపు సూక్తులు!

- అధికంగా మాట్లాడితే ప్రశాంతతను కోల్పోతారు. అహంకారంతో మాట్లాడితే ప్రేమానురాగాలను కోల్పోతారు. కోపంతో మాట్లాడితే బంధాలను కోల్పోతారు. చాలాసేపు మాట్లాడితే పేరును కోల్పోతారు. గర్వాతిశయంతో మాట్లాడితే ఆ దేవుని అనుగ్రహాన్ని కోల్పోతారు.
- మన యొక్క గొప్పతనము కిందపడిపోవడంతో ఉండిపోవడం లేదు. ఒక్కొక్కసారి కిందపడినప్పుడు, వెంటనే పైకి లేవడంతోనే ఉంటుంది.
- చెట్టుపైకి ఎక్కేందుకు కుదరని వ్యక్తే, 'నేను ఒక్కసారి కూడ చెట్టు పైనుంచి కిందపడలేదు'అని గొప్పగా చెబుతుంటాడు.
- వయస్సు యొక్క గొప్పతనం సంవత్సరాలలో కాదు, జీవించే జీవనశైలిలోనే ఉంటుంటుంది.
- చేస్తున్న పనిపట్ల గొప్ప మనోభావాన్ని కలిగివుండండి. ఎటువంటి హెచ్చుతగ్గులు ఎదురైనప్పటికీ, ఎట్టి పరిస్థితులలో మీ యొక్క ఘనతను వదలివేయరాదు. పురోభివృద్ధి దానంతటకు అదే వస్తుంటుంది.
- గతానుభవాలను తలుచుకుంటూ గర్వాతిశయంతో జీవితాన్ని కొనసాగించరాదు. అది భవిష్యత్తుకు సంబంధించిన కలలను ధ్వంసం చేస్తుంటుంది.
- 'పదవి' మీకు గొప్పతనాన్ని అందించడం కంటే, మీరే ఆ పదవికి గొప్పతనాన్ని కల్పించాలి.
- ఏ ఒక్కరితో మిమ్మల్ని మీరు పోల్చుకుంటూ ఆత్మన్యూనతాభావంతో కృంగిపోవద్దు. మీరు, మీరుగానే ఉండటాన్ని గర్వంగా భావించండి. మీరు ఈవిధంగానే ఉండాలని, ఆ భగవంతుడు మిమ్మల్ని సృష్టించాడు.
- మనం జీవిస్తోన్న ఊరు, దేశాన్ని తలుచుకుంటూ గర్వించాలి. మన జీవితం... ఆ ఊరు, దేశం ఔన్నత్యాన్ని బలపరిచేవిధముగా ఉండాలి.
- ఒక్కసారి జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, తాము తీసుకున్న నిర్ణయాలపట్ల ఏ ఒక్కరూ నూరుశాతం గర్వాతిశయంగా భావించడం లేదు. అయితే తప్పిదాల నుంచి తగిన పాఠాలను నేర్చుకుని సరైన పురోగమనపథములో వెళ్తున్నారు. ఆ విషయమై గొప్పగా భావించవచ్చు.
- ఒక్కొక్కరూ తమ యొక్క సంస్కృతి, సంప్రదాయాలపట్ల గొప్పగా భావించాలి. అవి లేకుండా మనకు పురోభివృద్ధి లేదు.
- విజయం అనేది, మీరు నిరంతర ఆలోచనలతో, గొప్ప కార్యనిర్వహణతో వరుసగా చేస్తోన్న ప్రయత్నాల వలన లభిస్తుంటుంది.
- ఒక వ్యక్తి, తన తెలివితేటలను గురించి గర్వాతిశయంతో మాట్లాడకూడదు. ఆ విషయం, ఒక ఖైదీ, 'చెఱసాలలో నేను ఉంటోన్నగది ఎంత పెద్దదో మీకు తెలుసా?'అని మాట్లాడుతుండటానికి పొంతన కలిగివున్నట్లుగా అన్నమాట.
- అందరూ పనులను చేస్తుంటారు. 'ఈ పనిని చేయడాన్ని నేను గొప్పగా భావిస్తున్నాను'అని భావిస్తుండేవారే, కాలగమనంలో విజయశిఖరాలను చేరుకుంటుంటారు.
- కీర్తిప్రతిష్ఠలు అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, మానసిక తృప్తి లభించడం లేదు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు గర్వించేవిధంగా జీవించినప్పుడే మానసిక తృప్తి లభిస్తుంటుంది.
- అపజయాలు ఎదురైనప్పటికీ, మీరు చేస్తోన్న పనికి సంబంధించిన ఘనతను కోల్పోవద్దు. ఆ తదనంతర విజయాలకు అదే ప్రక్కబలంగా ఉంటుంది.
- జీవితంలో మనం ఎదుర్కొని, దాటి వస్తుండే పోరాటాలే మనలను ఒక గౌరవనీయమైన వ్యక్తిగా సంపూర్ణతను పొందే విధంగా చేస్తుంటుంది.
- మీరు చేరుకోవలసిన లక్ష్యము బహుదూరములో ఉండవచ్చు. అయితే, దాటుకుని వచ్చిన దూరాన్ని తలచుకుంటూ గర్వించండి. తద్వారా మీరు ఉత్సాహవంతంగా పురోగమించేందుకు ప్రక్కబలంగా ఉంటుంటుంది.
- మానసిక బలంతో ఉండండి; అయితే మూర్ఖత్వాన్ని చూపించవద్దు; కరుణను కురిపించండి. అదేవిధంగా బలహీనంగా ఉండవద్దు; గర్వంగా భావించండి; అయితే ఎదుటివారిని ఎగతాళి చేయడం తగదు.
- ఇప్పటివరకు మీకు లభించిన వాటన్నింటినీ తలుచుకుంటూ గొప్పగా భావించండి. ఇంకా మీకు పలు అవకాశాలు దొరికేవిధంగా ఆ భావన మీకు సాయపడుతుంటుంది. ●



The Brand Trust Report - India Study 2021
Power of Trust
India's Most Trusted
Dhotis Brands
RAMRAJ
LITTLE STARS
KIDS DHOTIS • SHIRTS • KURTA
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

Pride in Every Thread.

RAMRAJ ©

COTTON

DHOTIS • SHIRTS

Experience the timeless elegance of Ramraj White Shirts & Dhotis, where tradition meets effortless style. Woven from the finest fabrics for unmatched comfort reflecting the pride of heritage with a modern flair. Wear it with confidence. Wear it with pride.

Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in


Culture India™
TRADITIONAL KURTA • DHOTIS
BY
RAMRAJ
Rooted in Culture. Defined by Style.
Experience the seamless blend of heritage and contemporary style with Ramraj's Kurta and Dhoti/Pyjama collection.
The Brand Trust Report - India Study 2021
Power of Trust
India's Most Trusted Dhotis Brands
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

RAMRAJ
lagnaa®
PURE SILK DHOTIS ● SHIRTS
SCAN QR CODE
FOR STORE LOCATION
The Brand Trust Report - India Study 2021
Power of Trust
India's Most Trusted
Dhotis Brands
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

తేటతెలుపు

చందాదారులుగా మారిపోండి!

'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

ఒక సంవత్సర చందా రూ.200
రెండు సంవత్సరాల చందా రూ.380

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

➲ మనియార్డర్లు స్వీకరించబడవు.
➲ రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

VENMAII
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :
ఫోన్ :
0421–4304106, 98422 74137

ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii
A/C No: 1809135000000299
Karur Vysya Bank,Tirupur SR Nagar Branch
IFSC Code: KVBL0001809.

విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా :	రెండు సంవత్సరాల చందా :
రూ. ~~200~~ రూ.125 మాత్రమే.	**రూ. ~~380~~ రూ.250 మాత్రమే.**

సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా :	రెండు సంవత్సరాల చందా :
రూ. ~~200~~ రూ.125 మాత్రమే.	**రూ. ~~380~~ రూ.250 మాత్రమే.**

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.

డాబుసరి మాటలు తప్పు!

రవికి అమెరికా, హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు అవకాశం దొరికింది. అతని తల్లికి అమితమైన ఆనందం. ప్రక్కింటావిడ ఈ విషయాన్ని గురించి తెలుసుకునేందుకు వచ్చింది. ఆమెకు కాఫీని అందించి, ''రవి కష్టపడి చదివినందుకు తగిన ఫలితం లభించింది. తనకు స్కాలర్‌షిప్ ఇస్తారు. దానివలన మాకు ఏమీ ఖర్చులుండవు. ఇది ప్రపంచంలోనే అరుదైన చదువు కావడం వలన, తనకు అమెరికాలోనే ఉద్యోగం దొరుకుతుంది''అంటూ వివరించింది.

ఇప్పటివరకు ఆమె మాట్లాడినది గొప్పతనము. ఆ తరువాత, ''రవికి దొరికిన ఈ అవకాశం మీ అబ్బాయికి దొరికే అవకాశం లేదు. అందుకు ప్రత్యేకమైన ప్రతిభ కావాలి''అని మాట్లాడటం డాబుసరి.

గొప్పతనానికి, డాబుసరికి ఒక నూలుపోగు అంతటి వ్యత్యాసమే. ఆ హద్దును దాటుతుండే పలువురు, అహంకారంతో ఆ భావనలను వ్యక్తీకరిస్తుంటారు. డాబుసరి శిఖరాగ్రంలో సదరు అహంకారం చేరుతుంటుంది.

పాఠశాలలో చదువుకుంటున్న ఒక విద్యార్థి, ఆటల పోటీలలో పాల్గొని, తను గెలుచుకున్న బహుమతులను ఇంటికి తీసుకెళుతున్నాడు. సంతోషంతో తన తల్లికి చూపిస్తున్నాడు. తనతో ఆటలు ఆడుతుండే ప్రక్కింటి చిన్నారికి వాటిని చూపించి సంతోషిస్తున్నాడు. తన గొప్పతనంతో, తను సంతోషిస్తుండే మధురక్షణాలు అవి.

ఇంకొక విద్యార్థి పాఠశాలకు వస్తున్నాడు. ''మా నాన్న గారికి దుబాయ్‌లో ఒక లాటరీలో ఒక కోటిరూపాయలు దొరికాయి''అని చెప్పి, ''మేము కొత్త కారును కొంటాము. కొంత ఇంటిని కొనుక్కుంటాము. ఆ ఇంట్లో ఒక గది నిండుగా నాకు బొమ్మలను కొనిపెడతాడు మా నాన్న. మేమందరం హాయిగా ఉంటాము''అంటూ ఆ విద్యార్థి చెబుతుండేది డాబుసరి.

ఏమి మాట్లాడుతున్నామనే విషయంలాగానే, ఎవరితో మాట్లాడుతున్నామనేది కూడ ముఖ్యాతిముఖ్యం. మూడు సంస్థలకు వరుసగా ముఖాముఖికి హాజరై నిరాకరించబడిన ఒక స్నేహితుని దగ్గరకు వెళ్ళి, ''నాకు జర్మనీలో ఉద్యోగము దొరికింది. నెలకు ఐదు లక్షల రూపాయల జీతం. ఇది ఎవ్వరికీ దొరకని అవకాశం. ఎంతోమంది ఈ ఉద్యోగం కోసం పోటీపడి ఓడిపోయారు''అంటూ సొంత డబ్బా కొట్టుకోవడం చాలా దారుణమైన విషయం. వచ్చే నెల ఇంటి అద్దెను చెల్లించేందుకు డబ్బులు లేక అవస్థలు పడుతుండే ఒక స్నేహితునితో, ''నాకు వ్యాపారంలో అకస్మాత్తుగా జాక్‌పాట్. గతనెల చాలా తక్కువ ధరకు కొనిన కిరణాసరుకుల ధరలు ఈనెల అకస్మాత్తుగా పెరగడంతో, ఈనెల నాకు రెండు లక్షలరూపాయల లాభం లభించింది. ఇంకొంచెం ధరలు పెరిగేవిధంగా ఉన్నాయి. అప్పుడు నేను మూడు లక్షలను సంపాయించినట్లవుతుంది. ఈ అదృష్టం వేరెవ్వరికీ దొరకలేదు''అని మాట్లాడుతుండటం అనాగరికం.

తన యొక్క సాధనలు, విజయాలను గురించి ఒకరు గొప్పగా చెప్పుకోవడంలో ఎలాంటి తప్పు లేదు. ఆ మాటలను ఎటువంటి సందర్భాలలో మాట్లాడుతున్నాము; ఎవరితో మాట్లాడుతున్నాము; ఎటువంటి మాటలను ఉపయోగిస్తున్నామనేది ముఖ్యాతిముఖ్యం. వారి మాటలు ఇతరుల మనస్సులను వేదనాభరితం చేయకూడదు. ఈ విషయంలో ఎక్కువమంది తప్పులను చేస్తుంటారు.

సొంతడబ్బా కొట్టుకుంటుండేవారు, ఎందుకు ఆవిధముగా మాట్లాడుతున్నారు, ఈ విషయమై కొన్ని కొన్ని కారణాలను చెబుతున్నారు మానసిక శాస్త్ర నిపుణులు.

- బడాయి మాటలు మాట్లాడుతుండేవారి మనస్సులో ఓవిధమైన భావం ఉంటుంటుంది. దానిని దాచిపెట్టుకునేందుకే బడాయి మాటలను ముసుగులాగ ధరిస్తుంటారు. దాని ద్వారా తమకు ఆత్మగౌరవం లభిస్తుం టుందని సదరు వ్యక్తులు భావిస్తుంటారు. అయితే, బడాయి మాటలను మాట్లాడటం ద్వారా వారు, ఇతరుల మనస్సులలో ఆత్మన్యూనత భావాన్ని కలిగిస్తున్నారనేది నిజం.
- అందరూ తమను చూసి ఆశ్చర్యంలో మునిగిపోవాలి., అందరూ తమ పట్ల ఆదరణను చూపించాలనే భావనతో పలువురు ఆత్మస్తుతిని కొన సాగిస్తుంటారు. అయితే, అవి రెండూ వారికి లభించడం లేదనే విష యమే నిజం.
- పలువురు, తాము బడాయి మాటలను మాట్లాడుతున్నామనే విషయాన్ని ఏమి తెలుసుకోకుండానే మాట్లాడుతుంటారు. 'మనకు జరిగిన మంచి విషయాలను బంధుమిత్రులకు చెప్పడములో తప్పు ఏమిటి?'అని భావిస్తూ మాట్లాడుతుంటారు. అయితే వారి యొక్క మాటల ధోరణి డాంబికంగా అనిపిస్తుంటుంది.
- ఇతరులతో మాట్లాడుతున్నప్పుడు, ఏవిధంగా మాట్లాడాలనే విషయం పలువురికి తెలియడం లేదు. సహజమైన పరస్పర అభినందనలకు తదనంతరం, ఏమి మాట్లాడాలనే విషయంలో స్పష్టత లేకపోవడంతో, తమను గురించి గొప్పలు చెప్పుకోవడాన్ని మొదలుపెడుతుంటారు.
- బడాయి మాటలను మాట్లాడుతుండేవారికి, సమాజముతో ఏమంతగా అనుబంధం ఉండదు. నూతన వ్యక్తులతో సంభాషించడం, బహిరంగ ప్రదేశాలలో ఎదురయ్యే వ్యక్తులతో సంభాషించడమనేది వీరికి తెలియదు. సమాజంతో కలసిపోవడం తెలియని వ్యక్తులే ఈవిధంగా ఏవో కొన్ని బడాయి మాటలను మాట్లాడుతూ కాలాన్ని గడుపుతుంటారు.

- ఏ ఒక్క విషయాన్నైనా ఇతరుల దృక్కోణంతో చూస్తుండే వారే కరుణార్ద్ర హృదయులు. 'మనం ఈవిధంగా మాట్లాడినట్లయితే, వినేవారు ఏవిధంగా భావిస్తారు?' అనే భావనతో ప్రతి ఒక్క విషయానికి సంబంధించి వారు ఆలోచిస్తుంటారు. బడాయిగా మాట్లాడుతుండే వారికి ఈ భావన ఉండదు.
- డాంబికంగా మాట్లాడుతుండే పలువురికి 'మనం అందరి కంటే గొప్పవాళ్ళం'అనే బడాయి ఉంటుం టుంది. 'వీళ్ళందరికీ మన ఎదురుగా కూర్చుని మాట్లాడగలిగే అర్హత లేదు'అని భావిస్తుండే ప్రదేశా లలో సదరు వ్యక్తులు, ఎదుటివారి దృష్టిలో కోతల రాయుళ్ళుగా మారిపోతుంటారు.
- బడాయి కబుర్లు మాట్లాడుతుండే కొందరికి ఆత్మ న్యూనతాభావం ఉంటుంటుంది. ఆ విషయం ఇతరు లకు తెలియకుండా ఉండేందుకు, వారు బడాయి కబుర్లను మాట్లాడుతుంటారు. ఇతరులలో ఆత్మ న్యూనత భావాన్ని ఏర్పరిచి, తమ గురించి గొప్పగా చెప్పుకునేందుకు సదరు వ్యక్తులు లేనిపోని ప్రగల్భా లను పలుకుతుంటారు.
- కొంతమందికి ఏచోటనైనా, అందరి దృష్టి తమవైపే ఉండాలనే భావన ఉంటుంటుంది. ఒక వివాహ వేడు కకు వెళ్ళినప్పుడు కూడ పెళ్ళికుమారుని కంటే తను ఇతరుల దృష్టిని ఆకర్షించాలని ప్రయత్నిస్తుంటారు. ఎవరికైనా శ్రద్ధాంజలిని ఘటించేందుకు వెళ్ళినప్పుడు కూడ తమను గురించే గొప్పలు చెప్పుకుంటుంటారు. ఇలా ప్రవర్తించడమనేదే డాబుసరికి ఉన్నత స్థితి.

డాబుసరి అనేది బంధాలను బ్రద్దలు చేసే ఒక దారుణ మైన విషయం. ఎవరైనా మీ దగ్గర బడాయి కబుర్లను మాట్లా డటం మొదలుపెట్టినట్లయితే, వారితో వేరే విషయాలను మాట్లాడుతూ, దిశ త్రిప్పేయండి. వారి మాటలను వినేం దుకు ఏమాత్రం ఇష్టంలేనట్లుగా మీ వదనాన్ని మార్చేసు కోవాలి. మధ్యలో మీ గురించి మీరు గొప్పగా మాట్లాడుతూ, ''అయ్యో, అనవసరంగా బడాయి కబుర్లు మాట్లాడేనే! ఇది తప్పు''అని చెప్పడం ద్వారా, అతని యొక్క తప్పిదాన్ని అవగతం చేయాలి. లేకపోతే ఎవరైనా ఒక ప్రముఖ వ్యక్తిని గురించి ప్రస్తావిస్తూ, ''అతను చాలా మంచి మనిషి. అయితే, తన గురించి ఎటువంటి గొప్పలు చెప్పుకోడు''అంటూ మాట్లాడండి. ఇలాంటి ఏ ఒక్క విషయానికి సరైన ఫలితం లభించనప్పుడు, సాధ్యమైనంత వరకు అటువంటి వ్యక్తి నుంచి దూరంగా జరగడం మంచిది. ●

ఈ విషయాలకు గర్వించండి!

- మీరు చేస్తోన్న పని, కుటుంబం, సౌకర్యాలు, స్వీకరించిన బాధ్యతలు అన్నింటి కలయికే మీరు. అటువంటి మిమ్మల్ని మీరు తలుచుకుంటూ గర్వించండి.
- మీ యొక్క ప్రతిభాపాటవాలను తలుచుకుంటూ గొప్పగా భావించండి. అవి ఎంతమందికి సాయపడుతున్నాయనే విషయాన్ని పరిశీలించి గర్వంగా భావించండి.
- ఆత్మవిశ్వాసంతో మీ పనులను చక్కగా చేయగలుగుతున్నారనే విషయాన్ని తలుచుకుంటూ గొప్పగా భావించండి.
- మీరు, ఎటువంటి సవాళ్ళను దాటుకుని వచ్చారనే విషయాన్ని గుర్తు చేసుకుని ఆనందించండి. ఆ పయనంలో నేర్చుకున్న పాఠాలను గుర్తు చేసుకుని, మానసిక తృప్తిని పొందండి.
- ఏదైనా తప్పు చేసినప్పుడు, దానిని ఒప్పుకోగల ధైర్యాన్ని కలిగివుండటంపట్ల గర్వించండి. పనులను చక్కగా ముగించినప్పుడు, ఆ యా విషయాలకు సంబంధించి స్వోత్కర్ష లేకుండా అణకువగా ఉంటున్నందుకు ఆనందించండి.
- ఒక పనిని తప్పుగా చేసినప్పుడు, అందుకు తగిన పరిష్కారంతో సదరు తప్పును సరిదిద్దుకోవాలి. ఇతరుల తప్పులను మన్నించినప్పుడు మనకు ప్రశాంతత లభిస్తుంటుంది. ఈ లక్షణాలు మీలో ఉన్నట్లయితే, వాటిని తలుచుకుంటూ ఆనందించండి.
- సందిగ్ధతలతో కూడిన తరుణాలలో, మీ మనస్సు ఆందోళనతో నిండిపోకుండా ఆ యా పనులను చక్కబెట్టినట్లయితే, మీలోని ఆ లక్షణాన్ని తలుచుకుని గర్వించండి. భయాందోళనలతో కూడిన సందర్భాలలో ధైర్యంగా పనులను చక్కబెట్టినట్లయితే, గర్వంగా భావించండి. తగిన సమయాలలో ఆ విషయాలను గుర్తు చేసుకున్నట్లయితే, మిగతా పనులను చక్కగా ముగిస్తుంటారు.
- ఎటువంటి పరిస్థితులలోనైనా కొత్త ప్రయత్నాలను చేయడంలో మీరు ఆసక్తిని కలిగినవారుగా ఉన్నట్లయితే, దేనినైనా ఓపెన్ హార్ట్‌తో ఆహ్వానించేవారుగా ఉన్నట్లయితే, ఆ విషయమై మీరు గొప్పగా భావించవచ్చు.
- ఒకరు, తనకు ఏమాత్రం ఇష్టంలేని పనిని చేయవలసినప్పటికీ, తన కుటుంబం అవసరాలకోసమే ఆ పనిని అంకితభావంతో పరిపూర్ణంగా చేయడం జరుగుతుంటుంది. అదేసమయంలో తను కలలు కంటున్న పనిని గురించి వెదకడం జరుగుతుంటుంది. మీరు అటువంటి కృషీవలురుగా ఉన్నట్లయితే, ఆ విషయాన్ని తలుచుకుంటూ సంతోషించండి.
- మీరు చేసేందుకు కుదరని, ఒకవేళ చేసినప్పటికీ, ఎటువంటి ఫలితాలను అందివ్వని పనులను ఎటువంటి సంకోచం లేకుండా తిరస్కరించండి. మిమ్మల్ని సంతోషపరుస్తుండే, మంచి ఫలితాలను అందించే పనులను చేసేందుకు అమితానందంతో ఒప్పుకోవచ్చు. మీలో ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే, ఆ యా విషయాలను తలుచుకుంటూ గర్వంగా భావించండి.
- ఏ వయస్సులోనైనా, ఎటువంటి పనికి మధ్యలో, కొత్తగా ఏవైనా విషయాలను నేర్చుకుంటూ, అభివృద్ధి సాధించాలనే భావన మీ మనస్సులో బలంగా ఉన్నదా? అలాంటి భావన కూడ మిమ్మల్ని గౌరవనీయులుగా మార్చేస్తుంటుంది.
- మిమ్మల్ని మీరు బాగా అభిమానిస్తూ, మీ కుటుంబసభ్యులను మరియు బంధుమిత్రులు అంటూ అందరితో కలగలసిపోతూ, ఆప్యాయతానురాగాలను పంచుకునే లక్షణం మీలో ఉన్నదా? ఏమాత్రం పరిచయం లేని వ్యక్తులకు తగిన సాయాలను చేస్తుండే లక్షణం మీలో ఉన్నట్లయితే, అదొక గొప్ప లక్షణం. ఆ విషయాన్ని గురించి తరచుగా ఆలోచిస్తూ ఆనందించండి. ●

మీ శరీరాకృతిని గొప్పగా భావించండి!

ఎంతోమందిని ఇబ్బంది పెడుతుండేది, తమ యొక్క శరీర ఆకృతికి సంబంధించిన ఆత్మన్యూనత భావనే. దానిని తరిమివేసి ఆత్మవిశ్వాసాన్ని పొందడమే మానసిక ప్రశాంతతకు మొదటిమెట్టు. అందుకోసం ఏం చేయాలి?

- 'ఈవిధంగా ఉంటేనే అందం' అంటూ చలనచిత్రాలలో, దృశ్య శ్రవణ యంత్ర ధారావాహికలలో కొన్ని కొన్ని ఉదాహరణలను చూపిస్తుంటారు. ఆ విషయాలను పట్టించుకోవద్దు. ఎంతో ఓపిగ్గా ముఖాలంకరణ (మేకప్) చేయించుకుని, దృశ్యీకరించిన కొన్ని కొన్ని దృశ్యాలలో కూడ సాంకేతిక నైపుణ్యంతో కొన్ని కొన్ని మార్పులను చేసి రూపొందించిన అందం అది. కాబట్టి ఆ దృశ్యాలతో మిమ్మల్ని మీరు పోల్చుకోవద్దు. ఈ సృష్టిలో అన్ని రూపాలు అందమైనవే.
- 'నా శరీరాకృతి అందంగా లేదే!'అంటూ నిరాశావాదంతో వేదనాభరితులైపోవద్దు. అందుకోసం ఆత్మపరిశీలన కూడ వద్దు. 'నా శారీరక ఆకృతిలో ఎటువంటి లోపం లేదు. నా శరీరాకృతి పట్ల నేను గర్వంగా భావిస్తున్నాను'అనే ఆశావహభావనతో ఆలోచించండి.
- 'నల్లగా ఉన్నాను', 'నా తలవెంట్రుకలు చక్కగా లేవు. దువ్వుతుంటే సరిగ్గా ఉండటం లేదు'అంటూ శరీరాకృతిని గురించిన నెగెటివ్ భావనలతో మనస్సును నింపేయవద్దు. అద్దంలో మీ శారీరక ఆకృతిని చూసుకుంటూ 'ఈ ఆకృతే నన్ను అన్ని పనులలో విజయాలను సాధించేవిధంగా తగిన ఉత్సాహాన్ని అందిస్తోంది'అనే ఆశావహ భావనతో మీ మనస్సును నింపేయండి.
- మీ శరీర ఆకృతి, బాడీలాంగ్వేజ్, నవ్వు, నడవడిక అంటూ మీ యొక్క సహజ ప్రవర్తనను గురించి, మీ ఆత్మీయులు అందిస్తుండే పొగడ్తలను మీ మనస్సులో పదిలపరుచుకోండి. అప్పుడప్పుడు ఆ యా విషయాలను గుర్తుకు తెచ్చుకోండి. ఎవరో ఒకరు నిరాశావహముగా మీ గురించి ఒక విషయాన్ని చెప్పినప్పుడు, మరుక్షణమే ఆ విషయాన్ని మరచిపోయేందుకు ప్రయత్నించండి.
- మీరు అభిమానించే మొదటివ్యక్తిగా మీరే ఉండండి. 'ఏంటి, ఇంత పొట్టిగా ఉన్నావు?'అంటూ హేళనగా మాట్లాడుతుండేవారి మాటలను ఏమాత్రం పట్టించుకోకుండా 'ఇలా పొట్టిగా ఉన్నందు వల్లనే నేను మిగతావారి కంటే ప్రత్యేకంగా గుర్తించబడుతున్నాను' అంటూ ఆశావహంగా భావించండి. మీ అంతరాత్మతో ఆశావహంగా సంభాషించండి.
- మానసికంగా ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు, మీ యొక్క ఆత్మీయుల సాయాన్ని అభ్యర్థించండి. మీ కుటుంబసభ్యులు మరియు స్నేహితులు ఏ విషయంలోనైనా మీకు ప్రక్కబలంగా ఉంటుంటారు. 'నీకేమి తక్కువ?'అనే వాళ్ళ యొక్క మాటలు, మీ మానసిక సమస్యలన్నింటినీ మాయం చేస్తుంటాయి.
- శారీరక ఆకృతి లాగానే, మీరు ధరించే దుస్తులు కూడ మీ యొక్క ఆకృతిని తీర్మానిస్తుంటాయి. చక్కగా సరిపోయే దుస్తులను ధరించండి. వదులుగా లేక బిగుతుగా లేని దుస్తులను, తమ పనులకు తగినవిధంగా ధరిస్తుండేవారు, తద్వారా ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పొందుతుంటారు. పాదాలకు ధరిస్తుండే పాదరక్షలు కూడ ఒకరి యొక్క గాంభీర్యతను తీర్మానిస్తుంటాయి.
- మీ ఆకృతిని చక్కగా ఉంచడంలో ఆహారం, శారీరక వ్యాయామము ప్రధాన పాత్రను పోషిస్తుంటాయి. అన్ని విధాలైన పోషకాలను అందిస్తుండే ఆహారాన్ని స్వీకరించండి. ఏదో ఒక శారీరక వ్యాయామాన్ని రోజూ మరచిపోకుండా చేయండి.
- మాటిమాటికి 'ఎంత బరువు ఉన్నావు? అని చూసుకోవడం లేనిపోని ఆందోళనను కలిగిస్తుంటుంది. కాబట్టి దానిని వదిలేయండి. శారీరక బరువులో ఏదైనా తేడా వస్తే, అది మనకు సహజంగానే తెలుస్తుంటుంది.
- ఎప్పుడూ చిరునవ్వులతోనే ఉండండి. చిరునవ్వులతో కూడిన వదనం, నిత్యం మిమ్ము లను అందంగా చూపిస్తుంటుంది.

శ్రద్ధాభక్తులతో గమనిస్తూ ఉండాలి!

బస్సును నడిపే శిక్షణను పొందేందుకు కొంతమంది వాహనచోదకులు ఎంపిక చేయబడ్డారు. వారికి శిక్షణ ఇచ్చేందుకు ఒక సీనియర్ శిక్షకుడు వచ్చాడు. ''నాలాగ నేర్పించేవారు ఈ జిల్లాలోనే లేరు. నా దగ్గర శిక్షణ పొందినవారిలో ఏ ఒక్కరూ ఒక్క యాక్సిడెంట్‌ను కూడ చేయలేదు'' అంటూ తన గురించి గొప్పగా చెప్పుకున్నాడు. ఆ తరువాత విషయానికి వచ్చాడు.

''దేనినైనా శ్రద్ధగా గమనించిన తదనంతరమే చెబుతుంటాను. వాహనచోదకునికి అది అత్యంత ముఖ్యమైన విషయం. ఏదైనాసరే, నా దృష్టినుంచి తప్పించుకోవడమనేది జరగదు'' అంటూ మరలా స్వోత్కర్ష కురిపించిన ఆ శిక్షకుడు, వాహనచోదకుని కుర్చీలో కూర్చుని, ఒక్కొక్క విడిభాగాన్ని గురించి వివరించసాగాడు. అప్పుడు లోపలకు వచ్చిన పర్యవేక్షక అధికారి (సూపర్‌వైజర్) ''అన్నింటినీ శ్రద్ధగానే గమనిస్తున్నారు. అయితే ఇది మీ బస్సేనా అనే విషయాన్ని గమనించకూడదా? మీరు శిక్షణ అందివ్వాల్సిన బస్సు ప్రక్కనే ఉంది. అక్కడికి వెళ్ళండి'' అన్నాడు. తన గురించి గొప్పగా చెప్పుకున్న ఆ శిక్షకుడు, సిగ్గుతో తల దించుకుని, ప్రక్కనున్న బస్సువైపుకు వెళ్ళాడు.

గొప్పతనము అందించే మత్తు!

ఇష్టపడతామో, లేదో... ఒక్కొక్కరూ పుట్టినప్పట్నుంచి, అంత్యదశ వరకు ఏదో ఒక విషయమై గర్వించేవిధంగా పెరుగుతుంటారు. ఇటువంటి గొప్పతనంతో ఏదో ఒకవిధమైన మత్తు ఉంది. కొంతమందికి తమ కులం, మతం, కొంతమందికి కుటుంబం, మరికొంతమందికి ఊరు అంటూ ఈ గొప్పతనం భావన రక్తంలో ఊరుతుంటుంది.

ఆత్మగౌరవంతో మాట్లాడుతుండే ఒకతను, అంతటితో ఆగిపోకుండా ఇతరులను గొడవలలోకి లాగుతుంటారు. ఈ తతంగాన్ని అన్నిచోట్ల చూడవచ్చు. ఈర్ష్య, గొప్పదనం అనేవి చాలా దగ్గర సంబంధాన్ని కలిగివుంటుంటాయి. అదొక విచిత్రమైన విషయం. ఉదాహరణకు ఒక్కొక్కసారి మనం విజయశిఖరాన్ని చేరుకుంటున్నప్పుడు, ఈర్ష్యాద్వేషాలతో కూడిన ఒక శత్రువును కూడ పొందుతుంటాము. మన అభివృద్ధి కొంతమందికి ఈర్ష్యను కలిగిస్తుంటుంది. దానిని మనం అడ్డుకోలేం. అయితే మనమే అందుకు తగిన మార్గాలను రూపొందించకూడదు.

నిజం చెప్పాలంటే, మన గురించి మనం గొప్పగా చెప్పుకోవడమనే విషయం... మన మనస్సులో గర్వం, అహంభావం, తలబిరుసుతనం వంటి అనవసరమైన పలు లక్షణాలను పిలుచుకుని వస్తుంటుంది. ఘనతతో కూడిన వాక్యాలను ఎదురుచూస్తుండే వ్యక్తిని, పొగడ్తలతో ముంచేసి తేలిగ్గా మట్టికరిపించవచ్చు. ఇటువంటి అబద్ధపు పొగడ్తలు చాలా ప్రమాదకరమైన మారణాయుధాలు. తుపాకీ తూటాలకంటే బలమైన మారణాయుధం ముఖస్తుతే. స్వోత్కర్ష అనే విషయానికి దూరంగా ఉండటం చాలా మంచిది. స్వోత్కర్ష వలన ఎలాంటి అభివృద్ధి ఉండదు. అందుకే దాని నుంచి దూరంగా ఉండటం మంచిది.

వివాహ స్వాగత వేడుకలో ఉపన్యాసం!

ఒక యువకునికి పెండ్లి జరిగింది. వివాహ స్వాగత వేడుక (రిసెప్షన్) లో అందరికీ కృతజ్ఞతలను తెలియజేస్తూ అతను ప్రసగించాడు. వైద్యునిగానున్న తన తండ్రి ఏవిధంగా తనకు అన్నివిధాలుగా అండగా ఉన్నాడనే విషయాన్ని గురించి అతను భావోద్వేగంతో ప్రసంగించాడు. ఒక దశలో తన చేతిలోనున్న చీటీలోని విషయాలను చదవడం మొదలు పెట్టాడు. అతని ప్రసంగంలో అకస్మాత్తుగా తడబాటు.

"ఈ చీటీలోని విషయాలను చదివేందుకు కుదరడం లేదు. ఇది మా నాన్నగారి చేతివ్రాత. వైద్యులైన మా నాన్నగారి చేతివ్రాతను అర్థం చేసుకోగల మందుల దుకాణాల ఉద్యోగులు ఇక్కడ ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు. తన గురించి గొప్పగా ఉపన్యసించమని, చీటీలో తన గురించి వ్రాసి ఇచ్చిన ఆ వైద్యునివైపు చూసిన వాళ్ళందరూ, తమ తలలపై తెగ కొట్టుకున్నారు.

"ఎటువంటి తప్పు లేదు"

ఎవరినైనాసరే, తద్రూపంగా శిల్పంగా చెక్కడమనేది ఒక శిల్పి యొక్క ప్రత్యేకమైన నైపుణ్యం. ఒకరిని చూస్తూ, అతనికి సంబంధించిన శిల్పాన్ని చెక్కినప్పుడు, ఏది శిల? ప్రాణంతోనున్న మనిషి ఎవరు? అనే విషయాన్ని కనిపెట్టేందుకే కుదరదు. ఆ శిల్పి, తను చెక్కే శిల్పానికి ఆవిధంగా ప్రాణం పోస్తుంటాడు. ఎన్నో దేశాల మహారాజులు అతనికి ఘనసత్కారాలు చేసినందువలన అతనికి గర్వం తలకెక్కింది.

ఆ దేవుళ్ళ శిల్పాలను ఎన్నింటినో రూపుదిద్ది, సకల దేవతల ఆశీస్సులను పొందిన ఆ శిల్పి, వృద్ధాప్యంలో తన మరణం ఎప్పుడు సంభవిస్తుందనే విషయాన్ని ముందుగానే గ్రహించిగలిగాడు. ఆ రోజు కూడ దగ్గర పడింది. ఆలోపు సదరు శిల్పి, తమ ఆకృతితో ఎన్నో శిల్పాలను చెక్కాడు. తన మరణం సమీపించినరోజున యమకింకరులు రావడాన్ని చూసిన అతను, ఆ శిల్పాల మధ్యకు వెళ్ళి నిలబడ్డాడు. ఆ యమకింకరులకు ఏది శిల్పి? ఏది శిల్పం? అనేది అర్థం కాలేదు.

అప్పుడు, ఒక యమకింకరుడు పన్నాగాన్ని అమలుపరిచాడు. "ఈ శిల్పాన్ని చెక్కినప్పుడు ఆ శిల్పి చాలా పెద్ద తప్పు చేశాడు" అని అన్నాడు. ఆ యమకింకరుడి మాటలను విన్న శిల్పికి కోపం తన్నుకొచ్చింది. వెనువెంటనే ఆ యమకింకరుని ముందుకొచ్చి, "ఏమంటివి? ఏమంటివి? నేను చెక్కిన శిల్పాలలో ఎటువంటి తప్పులు ఉండవు. ఈ శిల్పంలో కూడ ఎటువంటి తప్పు లేదు" అంటూ అరిచాడు. "మిమ్మల్ని కనిపెట్టేందుకే ఈ నాటకం" అని చెప్పి, అతని ప్రాణాలను తీసుకునిపోయాడు.

గొప్పలు మాట్లాడుతుండేవారు పరిస్థితుల్ని అర్థం చేసుకోకుండా సంకటపరిస్థితుల్లో ఇరుక్కుపోతుంటారు.

ఇవి కూడ గొప్ప విషయాలే!

జీవితంలో కొన్ని విషయాలు సహజమైనవిగానే అనిపించవచ్చు. అయితే, ఆ యా విషయాలను తలుచుకుంటూ గర్వముగా భావించండి. రోజూ సరైన సమయానికి నిద్రలేచి, సరైన సమయానికి నిద్రపోతుండటాన్ని తలుచుకుని గర్వంగా భావించండి. మూడుపూటలా సరైన సమయాలకు భోజనం చేస్తూవున్నట్లయితే, ఆ విషయాన్ని తలుచుకుంటూ గర్వంగా భావించండి. ప్రతిరోజూ మీ యొక్క పనులను చక్కగా ముగిస్తూ, మానసిక తృప్తితో ఇంటికి చేరుకుంటున్నట్లయితే, ఆ విషయాన్ని తలుచుకుంటూ గర్వంగా భావించండి. మీరు ఏ రంగములో ఉన్నప్పటికీ, ఆ రంగంలో ఏర్పడుతోన్న మార్పులు, పురోగమనాలను తెలుసుకుంటున్నట్లయితే ఆ విషయాన్ని తలుచుకుంటూ గర్వంగా భావించండి. ఎందుకంటే, ఎక్కువమంది ఈ విధముగా భావించడం లేదు.

గొప్పతనంతోపాటు వినయం అత్యంతావశ్యకం!

ఒక రాజును కలుసుకునేందుకు ఎంతోదూరం నుంచి ఒక సన్యాసివచ్చాడు. రాజసభలో కొన్నిముఖ్యమైనవిషయాలను రాజుగారు చర్చిస్తూ ఉండటం వలన, ఆ సన్యాసి ఎక్కువసేపు వేచి యుండాల్సివచ్చింది. ఆ తదనంతరం సదరు సన్యాసిని లోపలకు పిలిపించిన రాజు, ''క్షమించండి. ఒక ముఖ్యమైన చర్చ. అందువలన మీరు ఎక్కువసేపు వేచియుండేవిధంగా జరిగింది''అని అన్నాడు. అందుకు ఆ సన్యాసి, ''ఫర్వాలేదు''అని చెప్పి, తన తలపాగాను తీసుకుని చేతుల్లో పెట్టుకుని రాజుకి శిరస్సు వంచి నమస్కరించాడు. వెంటనే రాజు కూడ సింహాసనం నుంచి కిందికి దిగి, తన కిరీటాన్ని ప్రక్కనపెట్టి, సన్యాసికి నమస్కరించాడు.

వెంటనే అదిరిపోయిన మంత్రి, ''మహారాజా ఏమిటిది? ఆయన సన్యాసి, తలపాగాను తీసుకోవచ్చు. మీరుసైతం ఆయనలాగ కిరీటాన్ని ప్రక్కన పెట్టవచ్చా?''అని ప్రశ్నించాడు. అందుకు ఆ రాజుగారు, ''మంత్రివర్యా, ఆయన అపరిమితమైన వినయాన్ని చూపుతున్నారు. ఆయనకంటే అధికమైన వినయాన్ని చూపించాలి కదా! వినయంలో అందరికంటే ఉన్నతస్థాయిలో ఉండటమే ఏ రాజుకైనా గొప్పతనం. అందుకే ఆవిధంగా చేశాను''అని వివరించాడు.

పదవి లభించినప్పుడు మాత్రమే కాదు, ఏవిధంగానైనా గొప్పతనం అందినప్పటికీ, అప్పుడు మనలో ఏర్పడవలసినది వినయం. మనం ఎంతటి ఉత్తములుగా ఉన్నప్పటికీ, 'మనకంటే ఉత్తములు ఈ ప్రపంచంలో ఉన్నారు'అనే భావనను కలిగివుండాలి. మన బలం ఏమిటి, బలహీనత ఏమిటనే విషయం మనకు స్పష్టంగా తెలుసు. ఒక సందర్భంలో మన బలం మనకు విజయాన్ని అందించవచ్చు. ఇంకొక సందర్భంలో మన బలహీనతే మనలను అధఃపాతాళానికి నెట్టివేయవచ్చు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి.

''ఈ వ్యాపారంలో నాలాగ పండుని తిని టెంకెను విసిరేసిన వారెవ్వరూ లేరు''అని డాంబికంగా మాట్లాడటమో, ''నేను రాకముందు ఈ కార్యాలయం నిస్తేజంగా ఉండేది. నేనే ఈ కార్యాలయాన్ని సరిదిద్దాను''అనే వాక్యాలు ఒకరిని కోతలరాయుడుగా చూపిస్తుంటుంది. వినయవిధేయతలతో ఉండేవారినే ఈ ప్రపంచం ఇష్టపడుతుంది.

అదేవిధంగా 'వినయంగా ఉండాలి'అని అనుకుంటూ మరీ నిగ్రహంతో ఉండిపోకూడదు. ఆవిధంగా ఉన్నట్లయితే, మీరు చేస్తుండే మంచి విషయాలు ఎవ్వరికీ తెలియవు. మీ శ్రమ ఫలితాన్ని వేరెవ్వరో తమ యొక్క కృషిగా చెప్పుకుంటూ పేరుప్రఖ్యాతులను పొందుతూ

ఉంటారు. మీరు వేడుక చేసుకోవాలనుకునే తరుణాలను, మీ స్నేహితులతో పంచుకునే అవకాశం లేకుండా పోతుంటుంది. కార్యాలయంలో మీకు న్యాయబద్ధంగా లభించాల్సిన పదోన్నతికి లేనిపోని అడ్డంకులు ఎదురవుతుంటాయి.

మీ యొక్క కృషిని, విజయాలను, సాధనలను ప్రగల్భాలులాగ అనిపించకుండా చక్కగా తెలియజేయడం ఎలాగ?

❖ 'దీనిని ఎంతో కష్టంతో ముగించి బాగా అలసిపోయాను'అని చెప్పుకోవడమో, 'ఇది నాకు చాలా సాధారణమైన విషయం. ఇది నాకు చాలా సులభమైన పని'అని చెప్పుకోవడమో డాంబికం. ఒక కష్టమైన పనిని చేసి ముగించినప్పుడు ''ఈ పని చాలా కష్టంగా ఉంది. ఎంతటి కష్టాలు ఎదురైనప్పటికీ తప్పకుండా చేసి, ముగించాలనుకున్నాను. చేసేందుకు కుదిరింది''అని చెబుతున్నప్పుడు, మీ యొక్క అణకువ అవగతమవుతుంటుంది. మీరు చేసిన పనిని గురించి అందరికీ తెలుస్తుంటుంది.

❖ మీ సాధనలను గొప్పగా చూపించుకునేందుకు, ఇతరుల పనులను తక్కువగా అంచనా వేయవద్దు. ''మన సంస్థ యొక్క ఉత్పత్తులను నేను విక్రయించిన స్థాయికి ఇంకెవ్వరూ విక్రయించలేదు'' అని చెప్పుకోవడం మిమ్మల్ని గొప్పగా చూపించదు. ''మంచి వాడకందారులు దొరికారు. ఎప్పుడూ నేను అధికంగా విక్రయిస్తుండే విక్రయ ప్రతినిధిగా నన్ను వాళ్ళే ముందుకు నడిపిస్తున్నారు''అని చెబుతున్నప్పుడు, వినయం, మీ కృషి రెండూ కలగలసి వ్యక్తీకరించబడుతుంటాయి. కాబట్టి ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

❖ ''నా విజయానికి నేనే కారణం. నా నిరంతర కృషే నన్ను ఈ స్థాయిలో నిలబెడుతోంది''అని చెప్పడం డాబుసరి. సహోద్యోగులు, కుటుంబసభ్యులు, స్నేహితులు అంటూ పలువురి సహకారమే ఒక్కొక్కరినీ ఉన్నత స్థాయికి చేరవేస్తుంటుంది. వారి యొక్క సహకారాన్ని, తగిన సమయాలలో చెప్పడాన్ని మరచిపోవద్దు.

❖ ''నేనొక ప్రతిభావంతుడనైన కృషీవలుడను''అంటూ గర్వాతిశయంతో మాట్లాడటానికి బదులుగా గణన వివరాలను ప్రస్తావించడం మంచిది. ''గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం రెండింతలు అధిక లాభాన్ని సంపాయించాము''అని చెబుతున్నప్పుడు, ఆ మాటలలో పరోక్షంగా మీ యొక్క అవిరళ కృషిని గురించి తెలియజేసినట్లుగా అవుతుంది.

❖ తగిన సందర్భాలలో కృతజ్ఞతలను తెలియజేయడాన్ని మరువరాదు. ''ఇంత గొప్పగా నేను పనులను చేసేందుకు ఈ సంస్థ నాకు తగిన స్వతంత్రాన్ని అందించింది''అని, ''నా తోటి ఉద్యోగుల చేయూత వలననే, నేను ఇంతటి గొప్ప సాధనను చేయగలిగాను'' అంటూ ప్రారంభించి, ఆ తదనంతరం తమ సాధనలను గురించి చెప్పినట్లయితే, అందరూ చెవియొగ్గి వినడం జరుగుతుంటుంది.

❖ 'నేను గొప్పకోసం దీనిని చెప్పడం లేదు'అంటూ ఒకతను మొదలుపెడితేనే, ఆ తరువాత అతను మాట్లాడబోతున్నది బడాయి కబుర్లేనని అందరికీ అవగతమవుతుంటుంది. ''మీ అందరికీ ఒక గుడ్‌న్యూస్''అని ప్రారంభించినట్లయితే, ఆ మాటలు వినయాన్ని వ్యక్తీకరిస్తుంటాయి. ఈ రెండు పోకడలను గురించి తగిన స్పష్టతను ఏర్పరుచుకుని, తగినవిధంగా మాట్లాడుతుండాలి.

❖ అన్ని విషయాలను, అందరితో పంచుకోవలసిన అవసరం లేదు. దాని వలన ఎటువంటి ప్రయోజనము ఉండదు. అయితే, ఒక విజయాన్ని లేక సాధనను, ఒకరికి చెప్పినప్పుడు, తప్పకుండా ఆశావహమైన ఫలితం లభిస్తుందని అనిపించినప్పుడు, ఆ యా విషయాలను గురించి సదరు వ్యక్తితో మాట్లాడవచ్చు. ●

పాఠకుల స్పందన!



రామ్‌రాజ్ వారు అందిస్తోన్న 'సహాయం' తేటతెలుపు ప్రత్యేక సంచికను చదవకముందు వరకు, మనం చేస్తుండే సాయం ఇతరులకు మంచి చేస్తుంటాయని భావిస్తుండేదానిని. అయితే, ఇతరులకు సాయం చేయడం వలన మనకు కూడ మంచి జరుగుతుందనే విషయాన్ని 'సహాయం' ప్రత్యేక సంచికలో చాలా చక్కగా వివరించారు. 'తేటతెలుపు' సంపాదక వర్గానికి నా మనఃపూర్వక అభినందనలు.

– బి. సూర్యప్రభ, హైదరాబాద్

'సహాయం' ప్రత్యేక సంచికగా మీరు అందించిన తేటతెలుపు - ఏప్రిల్, 2025 సంచిక, ఒక బొక్కెసంలాగ దాచి పెట్టుకోవలసిన విలువైన సమాచారంతో కూడిన సంకలనం. మనస్సును బలపరిచే శక్తి అక్షరాలకు ఉన్నదనే విషయాన్ని రామ్‌రాజ్ అందిస్తోన్న 'తేటతెలుపు'నిరూపిస్తోంది.

– ఎమ్.బి. మోహన్, జగిత్యాల

ఏప్రిల్, 2025 - తేటతెలుపు ప్రత్యేక సంచికను చదివాను. ఆదిశంకరాచార్యులతో మొదలుపెట్టి గురువర్యులు అరవిందులు వరకు, ఆ యా ఉన్నత వ్యక్తులు చేసిన సాయాలను గురించి చదివిన తరువాత, సాయం చేయాలనే భావన నా మనస్సులో బలపడింది. ఇటువంటి ఉన్నత భావనలతో కూడిన మాసపత్రికను అందిస్తోన్న రామ్‌రాజ్ కాటన్ యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు.

– ఆలా సత్యనారాయణ, వేటపాలెం

ఘనత వహించిన కృషీవలునిగా మారండి!

ఏ పనిని చేసినప్పటికీ, దానిని గౌరవప్రదంగా భావించాలి. ఒక పారిశుద్ధ్య కార్మికునిగా ఉన్నప్పటికీ, 'ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ పారిశుద్ధ్య కార్మికుడిని నేనే. నాకంటే అత్యుత్తమంగా శుద్ధీకరణ పనులను ఏ ఒక్కరూ చేయలేరు' అని భావించడమే, ఆ పనికి మనం అందించే గొప్పతనం. ఆ భావనే ఒకరిని పురోగమనం వైపుకు నడిపిస్తుంటుంది. పనులను గొప్పగా భావిస్తూ చేస్తున్నప్పుడు అలసటగా అనిపించదు. మానసిక తృప్తి లభిస్తుంటుంది, పనిని సంతోషానందాలతో చేసేందుకు కుదురుతుంటుంది. ఈవిధంగా చేస్తుండేవారే, తాము పురోగమిస్తూ, సంస్థ యొక్క అభివృద్ధికి కూడ తోడ్పడుతుంటారు.

చేసే పనిని గొప్పగా భావిస్తూ కృషి చేయడం ఎలాగ?

- ఈ పనిలో నా వంతు కృషి, ఈ సంస్థకు ఏవిధంగా సాయపడుతోంది, తోటి ఉద్యోగులకు ఎటువంటి ఫలితం లభిస్తుంది, దీని ద్వారా వాడకందారులు అందుకునే మంచి ఫలితాలు ఏమిటనే విషయాన్ని పరిశీలించి కృషి చేయండి. ఈ ఉద్యోగం మీకు అందించిన మర్యాద, ఇందువలన మీ కుటుంబం పొందే ఫలితాలు మొదలైన వాటిని గురించి ఆలోచించండి. ఖచ్చితంగా గొప్పగా భావించడం జరుగుతుంటుంది.

- ఒక్కొక్కరోజు మీ పనిలో నైపుణ్యత అభివృద్ధి చెందుతుండాలి. నిన్నటికంటే ఈరోజు ఏ విషయంలో మనం అత్యుత్తమంగా చేశామనుకుంటూ ప్రతిరోజూ ఆలోచించాలి. తత్ఫలితంగా మానసిక తృప్తితో పాటు గొప్పతనం లభిస్తుంటుంది.

- గొప్ప లక్ష్యాన్ని తలుచుకుంటూ నీరసపడిపోవద్దు. దానిని చిన్న చిన్న భాగాలుగా విభజించుకుని చేయండి. మీరు ఆ లక్ష్యాన్ని సులభంగా చేరుకోగలరు. ఆవిధంగా విభజించుకోవడం వలన పని మరీ కష్టంగా అనిపించదు.

- ఒక సంస్థలో ఒక్కొక్క పనికి తగిన విలువ ఉంటుంది. 'మిగతావాళ్ళందరూ ముఖ్యమైన పనులను చేస్తున్నారు. నేనొక సాధారణమైన మనిషిని' అనే భావన ఎట్టి పరిస్థితులలో మనస్సులో తలెత్తకూడదు. ఎదుటివారు ఆవిధంగా చెప్పినప్పటికీ, మీరు పట్టించుకోవద్దు. మీరు ముఖ్యమైన వ్యక్తి కాబట్టి, ఆ సంస్థలో పని చేస్తున్నారు.

- మీ పని ద్వారా మీకు గౌరవమర్యాదలు లభించవచ్చు. అలాగే మీకు గౌరవంగా అనిపించవచ్చు. అయితే, తోటి ఉద్యోగులకు సాయపడినప్పుడే మానసిక తృప్తి లభిస్తుంటుంది. వారు ఏదైనా సమస్యతో మిమ్మల్ని సంప్రదించినప్పుడు, అందుకు తగిన పరిష్కారాన్ని సూచించండి. 'ఎలాంటి సమస్య అయినప్పటికీ, ఈయనను అడిగితే, తగిన పరిష్కారం లభిస్తుంది' అనే నమ్మకాన్ని తోటి ఉద్యోగుల మనస్సులలో బలపరచండి. తద్వారా లభించే గౌరవం ప్రత్యేకమైనది.

- ఏ పనినైనా అందరిలాగ చేస్తూ వుండిపోకుండా కాస్తంత విభిన్నంగా చేసేందుకు ప్రయత్నించండి. సంస్థ అభివృద్ధికి తగిన ఆలోచన ఏదైనా మీ మనస్సులో తలెత్తినట్లయితే, ఏమాత్రం సంకోచించకుండా తెలియజేయండి. మీ సంస్థ యొక్క ఉన్నతికి తగినట్లుగా మీ యొక్క ఆలోచనలు ఉండాలి. అదేవిధంగా మీ రంగంలో ఏర్పడుతోన్న మార్పులను పరిశీలిస్తూ, నేర్చుకునేందుకు ప్రయత్నించాలి.

గొప్పగా భావించేవిధంగా చేయండి!

- ఒక సంస్థలో ఉద్యోగం చేసేవారితో మొదలుపెట్టి, ఇంటి పనులను చేస్తుండే పనిమనిషి వరకు అందరికీ గర్వించేవిధంగా సందర్భాలను అందించినట్లయితే, వారు ఉత్సాహవంతంగా పనులను చేస్తుంటారు. అందుకు కొన్ని మార్గాలు :
- 'ఇవన్నీ ఇక్కడ పాటించే పద్ధతులు. ఈ పద్ధతులనే పాటించాలి. దీనిని ఈవిధంగా చేయడం ఉత్తమం'అంటూ ప్రారంభదశలోనే విడమరచి చెప్పాలి.
- 'చేయకూడనివి' అంటూ ఒక పట్టిక ఉంటుంది. ఆ యా విషయాలను ముందుగానే చెప్పినట్లయితే, వాళ్ళు తప్పులు చేయకుండా ఉండేందుకు కుదురుతుంది.
- ఒకతను కొత్తగా పనిలో చేరుతున్నట్లయితే, అతను ఆ సంస్థలో ఏర్పరిచే ప్రభావాన్ని గురించి అప్పుడప్పుడు అతనికి చెప్పాలి.
- అతను, తనకు తెలిసిన వాటన్నింటినీ చేయగలిగే అవకాశాలను అతనికి కల్పించండి.
- ఈ సంస్థ ఎప్పుడు మొదలై, ఏవిధంగా అభివృద్ధి చెందింది. భవిష్యత్తులో ఏ స్థానాన్ని చేరుకోవాలని ఆశపడుతుందనే విషయాన్ని అవగతం చేయాలి.
- మిగతా సంస్థల నుంచి మనం ఏ విషయంలో విభిన్నంగా ఉన్నామనే విషయాన్ని నొక్కి చెప్పండి. ఆ ప్రత్యేకతను కాపాడే బాధ్యతను వారికి అప్పగించండి.
- వారు పొందే విజయాలను పొగడండి. అందరిముందు వారిని అభినందించండి. విడిగా పిలిచి వారి తప్పులను గురించి చెప్పండి. అప్పుడే వారి మనస్సు ఉత్సాహవంతమై, ఆ యా పనులను చురుకుగా చేయడం జరుగుతుంటుంది.
- సరైన తరుణంలో పదోన్నతిని కల్పించండి.

అందరినీ గౌరవమర్యాదలతో చూస్తూ, ఆప్యాయతానురాగాలను పంచండి. అది మీ యొక్క సహజలక్షణముగా ఉన్నట్లయితే, కుటుంబంలో ప్రశాంతత ఉంటుంది. తోటి ఉద్యోగులు గౌరవమర్యాదలతో చూస్తుంటారు. వాడకందారులతో వినయంగా ప్రవర్తిస్తూ, మీ సంస్థ ఘనతను పెంపొందించండి.

మన పని పట్ల గొప్పగా భావించినట్లయితే, ఎదుటివారి కృషిని కూడ ప్రశంసించాలి. తోటి ఉద్యోగులు కొత్తగా లేక గౌరవప్రదంగా ఏదైనా పనిని చేసినప్పుడు మనసారా అభినందించండి. ఇతరులు మీకు సాయపడినప్పుడు, ఏమాత్రం ఆలస్యం చేయకుండా కృతజ్ఞతలను తెలియజేయండి. ఈ విషయాలు మిమ్ములను గౌరవప్రదమైన వ్యక్తిగా మార్చేస్తుంటాయి.

పనిలో తగిన క్రమశిక్షణను పాటించడాన్ని అలవాటు చేసుకోవాలి. సరైన సమయానికి పనికి వస్తుంటాడు; దేనినైనా చెప్పిన సమయానికిముగిస్తుంటాడు;ఎలాంటిఅడ్డదారులలోకి పోకుండా నిజాయితీతో పని చేస్తుంటాడనే పేరును పొందేందుకు ప్రయత్నించండి. అన్నింటికి సంబంధించి ఖచ్చితమైన పథక రచన చేయండి. ఒక విజయం కోసమే మనం కృషి చేస్తున్నామనే భావన నిత్యం మనస్సులో ఉంటూనేవుండాలి.

మీపైన నమ్మకాన్ని ఉంచి అందిస్తుండే పనులను ఏమాత్రం సంకోచించకుండా స్వీకరించండి. విజయాన్ని సాధించినప్పుడు అభినందనలను పొందినట్లుగా, అపజయాలకు బాధ్యత వహించి, విమర్శలను ఎదుర్కొనేందుకు వెనక్కి తగ్గవద్దు.

ఎటువంటి గందరగోళాలు లేకుండా పనిని ముగించండి. పని సమయంలో సొల్లుకబుర్లు తగదు. వ్యక్తిగతంగా ఎటువంటి సమస్యలు ఎదురైనప్పటికీ, వాటి ప్రభావాన్ని పనిలో చూపించకుండా ఉండటమనేది అత్యుత్తమ కృషీవలుల గుర్తింపు.

చేసే పనిపట్ల గొప్పతనంగా భావించడం వ్యక్తిగతంగా మీకు మంచిది, సంస్థకు మంచిది. 'ఈ సంస్థలో ఈవిధమైన వ్యక్తి ఉన్నాడు. అతనిలాగ అత్యుత్తమంగా పనులు చేసే వ్యక్తిని కనిపెట్టడమనేది చాలా కష్టం' అని పేరు పొందడం మిమ్మల్ని పురోగతివైపుకు నడిపిస్తుంది. మీ వలన సంస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు, అందుకు తగిన ఫలితాలు మీకు లభిస్తుంటాయి. గౌరవభావముతో పనులను చేస్తున్నప్పుడు, మీరు చేసే పనులు అర్ధవంతమైనవిగా మారుతుంటాయి. మీ మానసిక స్థితి నిత్యం సంతోషభరితంగా ఉంటుంటుంది. మీ యొక్క ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, కృషి మరింతగా బలపడుతుంటాయి. ●

ఔన్నత్యంతో కూడిన జీవిత సహచరిగా ఉండండి!

మనుషులు భావోద్వేగపరులు. ప్రేమ, అభిమానం, ఆప్యాయత మరియు ఆదరణ కోసం ఆత్రుత పడుతుండే మనస్సులతో ఉంటుంటారు. ఇవన్నీ స్నేహితులు, బంధువులు, సహోద్యోగులు, కుటుంబసభ్యులు అంటూ అందరి నుంచి లభించవచ్చు. అయితే ఇవన్నీ జీవిత సహచరి నుంచి లభించడమనేది ముఖ్యాతి ముఖ్యం. నిబంధనలు లేని ప్రేమాభిమానాలను, గౌరవమర్యాదలను జీవిత సహచరి అందించినట్లయితే, అంతకంటే గొప్ప విషయం జీవితంలో వేరొకటి లేదు. క్లిష్టమైన పరిస్థితులలో తను ప్రక్కబలంగా ఉన్నట్లయితే, ఎటువంటి సమస్యలనైనా దాటేయవచ్చు. ఔన్నత్యంతో కూడిన జీవిత సహచరిగా ఉండటం ఎలాగ?

● ఎటువంటి పనులకు మధ్యలోనైనా అప్పుడప్పుడు సంభాషించండి. పగలంతా ఏమి చేశాననే విషయాన్ని గురించి కొన్నిమాటలైనా మాట్లాడండి. మీ ఆలోచనలను, భావోద్వేగాలను వ్యక్తీకరించండి. జీవిత సహచరి చెబుతుండే సలహాలను, తన పనులను చులకన చేస్తూ మాట్లాడకూడదు. అలాగే తన మాటలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టేవిధంగా ఉన్నట్లయితే, ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పండి. సమస్యలనుంచి బయటపడేందుకు మౌనమే ఉత్తమ మార్గం అని చెబుతుంటారు. కానీ, జీవిత సహచరి దగ్గర మౌనంగా ఉండటమనేది లేనిపోని సమస్యలను సృష్టిస్తుంటుంది.

● మాట్లాడినట్లుగానే, శ్రద్ధగా వింటూ ఉండాలి. జీవిత సహచరి ఏదో ఒక విషయాన్ని చెబుతున్నప్పుడు, దృశ్యశ్రవణ యంత్రాన్ని చూస్తూనో, దినపత్రికను చదువుతూనో, చరవాణి తెరను చూస్తూనో, వేరే ఎటువైపో చూస్తూ, ఆ విషయాన్ని గురించి వింటూవుండవద్దు. మీ యొక్క శ్రద్ధ పూర్తిగా తన మాటలపైనే ఉంటుండాలి. ఇంట్లోనే ఉన్నప్పటికీ, తమ పనిని చేసుకుంటూ వేరే ప్రపంచంలో ఉంటుండే వారి సంఖ్య ఎక్కువే. ఉండీవుండనట్లుగా ఉంటుండే లక్షణం అది. కాబట్టి, అటువంటి సందర్భాలలో తన ప్రక్కనే ఉండటం మంచిది.

● జీవిత సహచరిని అలక్ష్యం చేయకూడదు. 'వేరే దారి లేక జీవితంలో మనతో తను కలవడం జరిగింది. తనకు మనం తప్పితే వేరే గతి లేదు' అనే విధంగా మాటలు, భావన, జీవితపర్యంతం మానని గాయంగా మనస్సులో ఉండిపోతుంటుంది. మీ యొక్క అవసరాలను తీర్చేందుకు ఉంటుండే ఒకరుగా తన గురించి భావించడం తప్పు. ఎన్నెన్ని వేడుకలు చేసినప్పటికీ, ప్రేమాభిమానాలు మాత్రమే ఇద్దరినీ మానసికంగా కలిపే శక్తిని కలిగివుంటుంటాయి. వాటిని అపరిమితంగా అందిస్తుండేవారికే అవి అవిరళంగా లభిస్తుంటాయి. మీ జీవితంలో తనకంటే ముఖ్యమైనవారంటూ వేరెవ్వరూ లేరనే విషయాన్ని సమయం, సందర్భం దొరికినప్పుడు అవగతం చేయండి.

● జీవిత సహచరి భావనలకు విలువను ఇవ్వండి. ఏదైనా తప్పు చేసినట్లయితే, సందిగ్ధత లేకుండా మన్నించమని అభ్యర్థించండి. అయితే మాటిమాటికీ తప్పులను చేస్తూ, మన్నించమని అడుగుతుండటం సరికాదు. వరుసగా లభిస్తుండే మన్నింపులు, మనఃస్ఫూర్తిగా వ్యక్తీకరించబడవు.

● తన అవసరాలు, కోరికలు మొదలైనవాటి విషయంలో మీ జీవిత సహచరికి స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలిగిన స్వేచ్ఛ ఉండాలి. ఒకరు మాత్రమే నిర్ణయాలను తీసుకుంటూ, వాటిని ఇంకొకరి నెత్తిపై పెడుతుండే జీవితంలో ఇద్దరికీ సంతోషం లభించదు.

● మీరు ఏ నిర్ణయాన్ని తీసుకుంటున్నప్పటికీ, ఆ విషయమై మీ జీవిత సహచరి అభిప్రాయాన్ని స్వీకరించాలి. 'నాకు అన్ని విషయాలు తెలుసు. నేను తీసుకునే నిర్ణయం సరిగ్గానే ఉంటుంది'అని భావించడం అహంకారం. మీరు తీసుకునేదే తుది నిర్ణయం అయిన ప్పటికీ, జీవిత సహచరిని సంప్రదించినప్పుడు, 'మనం ఈ కుటుంబంలో ముఖ్యమైన వారమే. మన అభిప్రాయం గౌరవించబడుతుంది'అనే భావన ఏర్పడుతుంటుంది. ఆ భావన వారిని సంతోషపరుస్తుంటుంది.

● ఎదురుచూడని ఆశ్చర్యాలే జీవితాన్ని ఆనందభరితంగా మార్చేస్తుంటాయి. ముఖ్య మైన రోజులలో, అవసరమవుతుండే సందర్భాలలో బహుమతులను అందిస్తూ ఆశ్చర్యపర చండి. బహుమతులవలే మాట్లాడుతుండే మాటలు కూడ ముఖ్యాతిముఖ్యం.

● తన ప్రతిభాపాటవాలను గురించి సందేహించవద్దు. తను ఏదైనా కొత్త ప్రయత్నాన్ని చేస్తున్నప్పుడు, 'నువ్వు ఖచ్చితంగా దీనిని చేయగలవు'అంటూ ప్రోత్సహించండి. ఆ విష యంలో తనకు చేతనైన సాయాన్ని చేయండి. తను, తన జీవితలక్ష్యాలను నెరవేర్చుకునేం దుకు తగిన సాయాన్ని చేయండి. తగిన సమయాలలో తనకు ప్రక్కబలంగా ఉండటమనేది జీవిత సహచరిగా, అది మీ యొక్క బాధ్యత.

● పలువురు దంపతులు 'థ్యాంక్స్'అనే మాటను పంచుకోవడాన్ని కాలగమనంలో మరచిపోతుంటారు. 'మన మధ్య ఇవన్నీ ఎందుకు?' అనుకుంటూ వదిలేస్తుంటారు. కానీ, 'థ్యాంక్స్'అనేది కేవలం ఒక పదం మాత్రమే కాదు, 'నాకోసం మీరు చేసిన విషయాన్ని నేను చాలా గొప్పగా భావిస్తున్నాను'అంటూ అవగతం చేసే పదం ఇది. కృతజ్ఞతలను తెలియజేయ డము, పొగడ్తలను కురిపించడం అనేవి జీవితాన్ని మరింత అర్థవంతంగా మార్చేస్తుంటాయి.

● పలువురు తమ జీవిత సహచరిని, తమకు లభించిన ఒక 'జోకర్'లాగ భావిస్తుం టారు. తనను పలువురిముందు ఎగతాళి చేయడం జరుగుతుంటుంది. తనకు ఏమీ తెలి యదని ముద్ర వేసి, హేళన చేస్తూ వుంటారు. జీవిత సహచరి భావనలను అలక్ష్యం చేయ రాదు. మిగతావారి హేళనలకంటే మీ యొక్క హేళనే తనను అధికంగా బాధిస్తుంటుంది. తనకు నిత్యం తగిన గౌరవమర్యాదలను అందించండి.

● ఒక బంధంలో నిజాయితీ లేకపోయినట్లయితే, ఆ బంధానికే అర్థం లేకుండా పోతుం టుంది. జీవిత సహచరితో నిజాయితీగా ఉండండి. మీ ఇద్దరి మధ్య ఎటువంటి రహస్యాలు ఉండకూడదు. కొన్ని విషయాలను పంచుకుంటున్నప్పుడు వాగ్వివాదాలు జరుగవచ్చు. మీ తరపు న్యాయాన్ని అవగతమయ్యేట్లుగా చెప్పండి.

● ఎలాంటి సమస్య ఎదురుపడకూడ దను కుంటూ చెబుతుండే ఒక అబద్ధం, భవి ష్యత్తులో అనవసరమైన సమస్యల్ని సృష్టించ వచ్చు. కాబట్టి, సహచరితో సాధ్యమైనంత వరకు నిజాయితీగా ప్రవర్తించాలి.

● చెప్పిన మాటను ఎట్టి పరిస్థితులలో తప్పకూడదు. మీ వలన చేయదగిన విషయా లనే ఒట్టేసి చెప్పొచ్చు. ఆ విషయాలను ఎంత కష్టాలు ఎదురైనప్పటికీ నెరవేర్చండి. మాట లకు, చేతలకు మధ్య తేడాలు ఉన్నట్లయితే, అటువంటి మనుషులకు తగిన విలువ ఉండదు. కాబట్టి మాట ఇచ్చేముందు బాగా ఆలో చించి మాట ఇవ్వాలి.

ఇతరులను ఒక్కమాటైనా మాట అనేం దుకు ముందు కాసేపు ఆలోచిస్తుంటాము. ఏ మాత్రం పరిచయం లేని వ్యక్తి, మనతో అమర్యాదగా ప్రవర్తించినప్పటికీ, అతనితో గొడవపడేముందు ఆలోచిస్తుంటాం. కానీ, జీవిత సహచరి విషయములో నోటికి వచ్చి నట్లుగా వాగుతుంటాము. ఇటువంటి పోకడ తప్పు. ఈ విషయంలో తగిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలి.

'ఇలాంటి ఆదర్శదంపతులుగా ఉండాలి' అంటూ ఉదాహరణగా చూపిస్తుండే దంపతు లందరూ 24 గంటలూ ఏకాభిప్రాయంతో ఉండరనేది నిజం. అదేవిధంగా ఉద్యోగం మరియు జీవిత అవసరాలకు కొన్ని గంటల పాటు వేర్వేరుచోట్ల ఉంటుంటారు. ఒకరు తీసుకుంటున్న నిర్ణయాన్ని ఇంకొకరు కళ్ళు మూసుకుని అంగీకరించడం లేదు. తప్పుడు నిర్ణయాలను తీసుకుంటున్న సమయములో 'ఇది తప్పు' అంటూ నొక్కి చెప్పి, అవగతం చేస్తుంటారు. జీవిత సహచరి అడిగేవాటన్నిం టినీ ఏ ఒక్కరూ చేయడం లేదు. 'ఇది మనకు తగదు'అంటూ వివరించి, నిరాకరిస్తుంటారు.

అయితే, వీటన్నింటినీ దాటి, 'మనం భద్రతతో కూడిన ప్రదేశంలో ఉన్నాము'అనే ప్రశాంతతే జీవితసహచరికి అందిస్తున్నారు. అదే నిజమైన గొప్పతనం.

జీవితసహచరిని గౌరవించండి. ●

గర్వించదగిన తల్లిదండ్రులుగా ఉండండి!

ఒక చిన్నారిని చక్కగా పెంచడం వంటి మానసిక ఒత్తిడితో కూడిన బాధ్యత వేరొకటి లేదన్నది నిజం. వారిని వినయ విధేయతలు, ధైర్యం, స్వతంత్రం, జ్ఞానసంపద అంటూ అన్నింటినీ కలిగిన ప్రత్యేక ప్రతిభ గలవారిగా పెంచడమనేది ఒక పెద్ద సవాలు. వారికి ఎలాంటి సమస్యలు లేకుండా శ్రద్ధాభక్తులతో చూసుకోవాలి.

తప్పులే చేయని తల్లిదండ్రులు అంటూ ఉండరు. తప్పులు చేయని పిల్లలు కూడ ఉండటమనేది అరుదు. పిల్లల తప్పులను సరిదిద్దుతూ, తమ తప్పుల నుంచి తగిన పాఠాలను నేర్చుకుని సరైన విషయాలను చేస్తుండేవారే గర్వించదగినవారుగా మారుతున్నారు. ఆ విధంగా మారేందుకు కొన్ని ఆలోచనలు :

- పిల్లలు భావోద్వేగాల గుట్టలుగా ఉంటుంటారు. అకస్మాత్తుగా కోపం వస్తుంది; కొన్ని నిముషాలలోనే దానిని మరచిపోయి నవ్వుతుంటారు. ఎదురుచూడని సమయాలలో పెద్ద మనస్సుతో ప్రవర్తిస్తుంటారు. కొన్ని కొన్ని చిన్న చిన్న విషయాలకు పంతం పడుతుంటారు. వారి యొక్క భావోద్వేగాలకు తగినవిధంగా పట్టించుకుని ఎప్పుడూ వారితో మాట్లాడుతూ ఉండండి.

- ఒక వాహనాన్ని కొంటున్నప్పుడు, దానిని ఏవిధంగా నడపాలనే విషయాన్ని గురించి ఒక గైడును అందిస్తుంటారు. ఏదైనా యంత్రాన్ని కొంటున్నప్పుడు, దానిని ఏవిధంగా ఉపయోగించుకోవాలంటూ ఒక గైడు పుస్తకాన్ని అందిస్తుంటారు. పిల్లలు అటువంటి గైడులతో మన దగ్గరకు రావడం లేదు. ఒక్కొక్క చిన్నారి ప్రత్యేకతను కలిగివుంటుంటారు. ఒక్కొక్క సమయంలో వారి యొక్క అవసరాలు కూడ మారుతుంటాయి. 'పిల్లలను ఈవిధంగా పెంచాలి' అంటూ తగినన్ని మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ఒక్కొక్క చిన్నారి గుణగణాలను అనుసరించి అవి మారుతుంటాయి. పిల్లలకు మీరు ఎన్నో విషయాలను పరిచయం చేసినట్లుగానే, పిల్లల పెంపకం గురించి పలు విషయాలు ఉన్నాయి. ఆ విషయాన్ని అర్థం చేసుకుని వారి పట్ల తగిన శ్రద్ధ వహించండి.

- తల్లిదండ్రుల పద్ధతులను పాటించేవిధంగానే ఒక చిన్నారి ఉంటుంటుంది. వాటన్నింటినీ దాటి, వారి యొక్క ప్రత్యేకతలు, ప్రతిభాపాటవాలు ఉంటుంటాయి. ఒక చిన్నారి గణితంలో గొప్ప తెలివితేటలను కలిగివుండొచ్చు, ఇంకొక చిన్నారి ఏ యంత్రాన్ని అయినా పరిశీలించి బాగుచేయగల ప్రతిభను కలిగివుండొచ్చు. మనలాగ ఉండకుండా, మనం ఎదురుచూసినట్లుగా ఉండకుండా, ఇలా వేరే దిశలో వెళ్తున్నారే అనుకుంటూ కలత చెందవద్దు. వారి యొక్క ప్రత్యేక ప్రతిభను గమనించి ప్రోత్సాహాన్ని అందివ్వండి. అదేవిధంగా కొన్ని కొన్ని ప్రత్యేక విషయాలను వారికి నేర్పించండి.

- అందరు మనుషులు, బలం-బలహీనతలు, తప్పు-ఒప్పుల సంగమమే. మనలో లేని ఖచ్చితత్వాన్ని పిల్లలలో ఎదురుచూడటం తప్పు. తప్పు చేసి వాళ్ళు ఇబ్బందులు పడుతున్నప్పుడు, తమ

బలహీనతలను గ్రహించి ఆత్మన్యూనత భావానికి లోనవుతున్నప్పుడు, 'ఇవన్నీ సహజమే'అని చెబుతూ పిల్లల మానసిక బలాన్ని బలపరచండి.

- వరాన్ని తీసుకొచ్చిన దేవతలాగ చిన్నారిని చూస్తుండవద్దు. పిల్లలు కూడ తప్పులను చేస్తుంటారు, అబద్ధాలు చెబుతారు, ఏదైనా తప్పు చేసి, దానిని మీకు తెలియకుండా దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. 'మన పిల్లాడు ఈవిధంగా ఉండొచ్చా?'అంటూ కోపాన్ని ప్రదర్శించవద్దు. చిన్నారిని దండించవద్దు. ఒకవేళ కోపావేశంతో దండించినప్పటికీ, వెంటనే తనను క్షమాపణ అడిగి, సమాధానపరచండి. తద్వారా తనకు కూడ తప్పు చేసినప్పుడు మన్నించమని అడిగే పద్ధతి అలవడుతుంది.

- చిన్నారిగా ఉన్నప్పుడు విపరీతమైన ప్రేమాభిమానాలను కురిపిస్తుండే తల్లిదండ్రులు, పిల్లలు పెరిగేకొలదీ వాటిని తగ్గించుకుంటుంటారు. ఆహారపు అలవాట్లు, చదువు, ఆటలు, దుస్తులు అంటూ పలు విషయాలను ప్రస్తావిస్తూ, పిల్లలపై నిందారోపణ చేస్తుంటారు. తత్ఫలితంగా పిల్లలకు, తల్లిదండ్రులకు మధ్య పెద్ద గ్యాప్ ఏర్పడుతుంటుంది. ఏ వయస్సులోనైనా ఇటువంటి గ్యాప్ ఏర్పడకుండా తగిన జాగ్రత్తలను పాటించండి. బహుమతులను అందించడం, వారితో గడిపేందుకు తగిన సమయాన్ని కేటాయించడం, సంభాషించడం, వారి యొక్క ఇష్టాయిష్టాలను తెలుసుకోవడం అంటూ తరచుగా వారి ప్రపంచంలోకి అడుగుపెడుతుండాలి.

- ప్రేమాభిమానాలకు మధ్య మందలింపు కూడ అవసరమవుతుంటుంది. వారిని రక్షించేందుకు, వారికి ఎటువంటి చెడు జరగకుండా ఉండేందుకు తగిన పర్యవేక్షణ, మందలింపులను అందివ్వండి. అదేసమయంలో చక్కగా చూసుకుంటాననుకుంటూ సామాజిక అనుభవాలను వారితో పంచుకోకుండా ఉండిపోవద్దు. సమాజంలో మంచి ఉంటుంది; చెడు ఉంటుంది అనే విషయాన్ని పిల్లలు అవగతం చేసుకోవాలి. అటువంటి అనుభవాలు లభించకపోయినట్లయితే, వారు ప్రతి విషయానికీ తడబడుతుంటారు.

- పిల్లల యొక్క కోరికలు విచిత్రమైనవి. మనం కలలలో కూడ ఎదురుచూడని విషయాలకు కూడ పిల్లలు ఆశపడుతుంటారు. మనం ఎంతో ఆశగా వారికోసం చేస్తుండే ఒక విషయాన్ని 'నచ్చలేదు' అంటూ నిరాకరిస్తూ ఉంటారు. మనకు నచ్చిన ఒక విషయం పిల్లలకు నచ్చాలని ఎటువంటి నిబంధన లేదు. ఈ విషయాన్ని అవగతం చేసుకోండి. వారి ఆశలను నెరవేర్చుకునేవిధంగా చేయండి. అదే సమయంలో, వారి యొక్క ఆశలు, ఇబ్బందులు పెట్టవచ్చనే విషయం మీకు అవగతమైనట్లయితే, ఆ విషయాన్ని వారికి చక్కగా వివరించి చెప్పండి. ఇబ్బందులు కలిగించే కోరికల గురించి వారికి స్పష్టంగా వివరించి చెప్పి, ఆ యా విషయాలు చేయకుండా ఉండేవిధంగా తగిన జాగ్రత్తలను పాటించాలి.

- మీరు, పిల్లలకు చాలా ఇష్టమైన వ్యక్తులుగా ఉండొచ్చు. ఏ మాత్రం ఇష్టపడని వ్యక్తులుగా కూడ మీరు ఉండొచ్చు. ఈ విషయాన్ని చక్కగా అర్థం చేసుకోండి. వారు ఇష్టపడుతుండే పనులను మీరు చేసినప్పుడు, మీపట్ల అభిమానాన్ని కురిపిస్తుంటారు. వారు ఇష్టపడని ఒక విషయానికి సంబంధించి మీరు బలవంతపెడుతున్నప్పుడు, వారు మిమ్మల్ని ద్వేషిస్తుంటారు. ఇవన్నీ ఆ యా సందర్భాలలో వ్యక్తీకరిస్తుంటారు. ఆ విషయాన్ని అర్థం చేసుకుని, పిల్లలపై ప్రేమాభిమానాలను కురిపించండి.

- పిల్లలు ఒక చిన్న సాధన చేసినప్పటికీ, ఆ విషయాన్ని పరుగులు పెట్టుకుంటూ వచ్చి ముందుగా చెబుతుండేది మీకు మాత్రమే. మీ వయస్సుకు, అనుభవానికీ అదొక సాధారణమైన విషయంగా అనిపించవచ్చు. అయితే పిల్లలకు సంబంధించినంతవరకు అదొక గొప్ప సాధన. వాళ్ళ యొక్క ఆనందాన్ని అర్థం చేసుకుని, మనసారా వారిని అభినందించండి. వారిని ఉత్సాహపరిచే మొట్టమొదటి వ్యక్తిగా మీరే ఉండండి.

- తల్లిదండ్రులే పిల్లలకు రోల్‌మోడల్స్. తల్లిదండ్రుల యొక్క ప్రతి చర్య పిల్లలపై ప్రభావాన్ని చూపుతుంటుంది. వారికి సంబంధించినంతవరకు, ఈ ప్రపంచంలో పిల్లలకు గొప్ప ఆదర్శమూర్తులనేవారు, వారి యొక్క తల్లిదండ్రులే. కాబట్టి, ఈ విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలను పాటించాలి. పిల్లలు గౌరవప్రదంగా భావించే తల్లిదండ్రులుగా ఉండేందుకు ప్రయత్నించాలి. ●

ఈవిధంగా గొప్పగా భావించుకూడదు!

జీవితంలో అభివృద్ధి చెందుతున్నప్పుడు వినయవిధేయతలు కావాలి. సదరు పురోగతి వలన గర్వాతిశయంతో కొన్ని కొన్ని విషయాలను తప్పుగా చేయరాదు. ఆ విషయమై మనం పట్టించుకోవలసిన కొన్ని విషయాలు :

- ఎవరో ఒకరు, ఏదో ఒక విషయాన్ని నేర్పించబోతున్నప్పుడు, 'మనకు తెలియని ఏ విషయాన్ని నేర్పించబోతున్నాడు?' అనే అలక్ష్య భావన తగదు. ఎంత పెద్దవారైనప్పటికీ, వారికి తెలియని పలు విషయాలు ఈ ప్రపంచంలో ఉన్నాయి.
- ఏదో ఒక పనిని చేయమని, ఎవరో ఒకరు అడిగినప్పుడు, 'పోయి పోయి ఈ పనిని మనం చేయడమా?' అంటూ తక్కువగా భావించకూడదు. ఎదుటివారికి చిన్న చిన్న సాయాలను చేయడం ద్వారా గౌరవమర్యాదలను అందుకోవాలి.
- కొన్ని విషయాలను ముగించలేక నానా అవస్థలు పడుతున్నప్పుడు, 'మనం ఎంత గొప్పవాళ్ళం! ఈ విషయం కోసం ఇతరుల సాయాన్ని అడగడమా?' అని భావించకూడదు. ఆ గర్వాతిశయం, మనలోనున్న పలు బలహీనతలను మనకు అవగతం చేయనివ్వదు.
- ఒక సంభాషణ సందర్భంగా తన ఉద్యోగం, పదవి, ఆర్థికస్థితి అంటూ అన్నింటిని గురించి గొప్పలు చెప్పుకుంటూ మాట్లాడకూడదు. ఆవిధంగా మాట్లాడుతుండటం వలన మనం ఇతరులను గురించి తెలుసుకునే అవకాశం లేకుండా పోతుంటుంది.
- 'నాకు అతను తెలుసు', 'ఇతను నా మాటను జవదాటడు' వంటి డాంబికాలు కూడ తగదు. 'నేను గొప్పవాడిని' అని చెప్పుకునేందుకు, ఈవిధంగా మాట్లాడుతుండటం కూడ ఆత్మస్తుతే! మీ యొక్క అర్హతలను అనుసరించే మీరు గౌరవించబడుతుండా, ఎవరో ఒకరి స్నేహితునిగా ఉన్నందుకు కాదు.
- మనకంటే దిగువస్థాయిలోనున్నవారితో కరుణతో ప్రవర్తిస్తుండాలి. దయార్ద్రహృదయంతో తగినసాయాన్నిచేయాలి. ఆసందర్భంలో, 'వీళ్ళ కంటే నేను గొప్పస్థితిలో ఉన్నాను' అనే గర్వం ఎట్టి పరిస్థితులలో మనస్సులో తలెత్తకూడదు.
- ఎవరో ఒకరు అక్కరతో హితబోధ చేస్తున్నప్పుడు, 'నాకు అన్నీ తెలుసు' అనే భావనతో మాట్లాడుతూ ఉండకూడదు. జీవితంలో క్లిష్టమైన సమస్యల యొక్క తాళంబుర్రను తెరిచే తాళంచెవిలు మన మెదడులో ఉండే అవకాశం లేదు.
- ఎప్పుడూ, ఎవరో ఒకరిని విమర్శిస్తూ ఉండిపోకూడదు. వారు చేస్తుండే మంచి పనులను గుర్తించి పొగడాలి. అప్పుడే వారి యొక్క తప్పులను ఎత్తిచూపుతున్నప్పుడు చెవియొగ్గి వింటుంటారు. మన అభిప్రాయాలకు తగిన విలువను ఇస్తుంటారు.
- మన ప్రతిభ, కృషి, పనులు వంటి విషయాలకు సంబంధించి ఎదుటివారు మనలను పొగడుతూనే వుండాలనుకుంటూ ఎదురుచూడకూడదు. అదేవిధంగా విమర్శలను కూడ పట్టించుకోవాలి. అక్కరతో చెబుతుండే అభిప్రాయాలను చెవియొగ్గి వినాలి. ఆ విషయాలను పాటించేందుకు ప్రయత్నించాలి.
- ఇల్లు, ఉద్యోగం, వ్యాపారం, పరిశ్రమ, సమాజం అంటూ అన్ని చోట్ల పాటిస్తుండే నియమనిబంధనలను గౌరవిస్తూ పాటించాలి. 'నేను వీటన్నింటికీ అతీతుడను' అనే భావన ఎలాంటి పురోగతిని అందివ్వదు. వినయవిధేయతలే గొప్పతనాన్ని అందిస్తుంటాయి. ఆ విషయంలో తగిన పద్ధతులను పాటించాలి.

Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL



Inners for Winners
RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
Engineered
For the Everyday
Champion,
Everywhere
Shreyas Iyer - Cricketer
SUKRA
SUPER FINE COTTON VESTS
ROMEX
SUPERIOR BANIANS
RISE-UP
PREMIUM BANIANS
ACOSTE
LUXURY INNERWEARS
Breeze
Eye Let Vests
WinStripe
STRIPED BANIANS
ARCHERY
GYM VEST
COMPACT
PREMIUM COTTON RIB VESTS
LITTLE STARS
KIDS INNERWEARS
Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-05-2025. Posted at Tirupur BPC on 5th of every month.